నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

శనివారం | జనవరి 11, 2025 | www.navatelangana.com

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ -నవాబ్‌పేట



మండల పరిధిలోని రాంసింగ్ తాండాలో ఎమ్మెల్యే నిధులతో నాలుగు లక్షల రూపాయల అంచనాలతో సీసీ రోడ్డును ఆ తాండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబదాస్ నాయక్ భాస్కర్ నాయక్, రాజు నాయక్ ,రమేష్ నాయక్ ,తాండా వాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాల అభివృద్ధికి అడుగులు ముందుకు సాగుతూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో తాండా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉదండాపూర్ బాధితులకు అండగా 'ఎంపీ మల్లు రవి '

నవతెలంగాణ నవాబ్ పేట



ఉదండాపూర్ రైతుల పక్షాన మద్దతుగా నిలబడి ధర్నా చేసిన కేసులో నేడు కోర్టుకు హాజరు వైనారు.2018 సంవత్సరంలో ఉదండాపూర్ బాధితులకు నష్టపరిహారం పెంచాలని ధర్నా చేసిన నాయకులపై అప్పటి కెసిఆర్ ప్రభుత్వం కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. అట్టి కేసులో ప్రస్తుత నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,రాంప్రసాద్, నిత్యానందం మహమ్మద్ ఖాజా మైనోద్దీన్, రామ్ మోహన్ ఖయ్యూమ్ నందా కిషోర్ ఉమాయున్ తదితరులు శుక్రవారం కోర్టుకు హాజరైయ్యారు.ప్రభుత్వం ఉదండాపూర్ రైతులకు నష్టపరిహారం పెంచాలని, మాపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ముంపు రైతులు కోరారు.

చైనా మాంజాలతో ముప్పు.. అమ్మితే కఠిన చర్యలు : ఎస్సై తిరుపాజీ

నవతెలంగాణ -బాలానగర్



బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాలల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా పతంగి విక్రయ దారుడు చైనా మాంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బాలానగర్ ఎస్సై తిరుపాజీ శుక్రవారం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పతంగి ఎగర వేయడానికి ఉపయోగించే చైనా మంజ వల్ల మనుషులతో పాటు పక్షులకు ప్రమాదకరంగా మారాయన్నారు. నైలాన్, సింథటిక్ దారాలతో ప్రమాదం పొంచి ఉందని వ్యాపారులు ఈ దారాలను విక్రయించొద్దని తెలిపారు. చైనా మాంజాలు ఎవరైనా అమ్మితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. పతంగిలు ఎగరవేసేటప్పుడు పిల్లలు పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలు ఉన్నచోట పతంగులు ఎగరవేయ కూడదన్నారు. విద్యుత్ స్తంభాలు లేని చోట విశాలమైన ప్రదేశంలో పిల్లలు పతంగులను ఎగరవేయాలని సూచించారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు..

నవతెలంగాణ-గండీడ్

మండలంలోని వెన్నచెడ్ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6 వ తరగతిలో 100 సీట్లు,7 వ తరగతి నుంచి 10 వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ రయీస్ ఫాతిమా శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 6 వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 తేదీ వరకు ఆన్లైన్ లో %htt:/ Telanganams.cgg.gov.in% వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 13 వ తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కావున మండల విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిశ్రమ నడప కుంటున్నాం

- నవదుర్గ అదనపు ప్లాంటు కోసం..
- ప్రజాభిప్రాయ సేకరణ సక్సెస్

నవతెలంగాణ బాలానగర్



రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు నెలకొల్పడానికి ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తెచ్చేందుకు ముందుకు సాగుతున్న ప్రభుత్వం ఎంతో ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు ప్రసంగించారు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని మోతీగనాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల నవదుర్గ ఐరన్ పరిశ్రమ శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణను జరిగింది గత 20 సంవత్సరాల నుంచి ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరిసర మండలం నడుపుకుంటున్న యజమాన్యానికి అదన విస్తులాంటి నిర్మించుకోవడానికి మాకు ఎలాంటి లేదని దాదాపు 20 మంది రైతులు గ్రామస్తులు ప్రసంగించారు.మూడు నెలలకు ఒకసారి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఫిల్టర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని పలువురు ప్రసంగంలో ప్రసంగించారు.అనంతరం పరిశ్రమ ఇంజనీర్ మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు తేలికపాటి వాయు కాలుష్యం వదులుతున్నామని ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరిశ్రమను నడుపుకుంటున్నామని వివరణ ఇచ్చారు. గత 20 సంవత్సరాల నుండి నెలకొల్పుకుంటూ వాయు కాలుష్యం. జల కాలుష్యం. శబ్ద కాలుష్యం రావటం లేదని తెలిపారు. గ్రామస్తులతోపాటు పరిశ్రమ నేర్పుకోవటానికి మాకు ఎలాంటి ఇబ్బంది లేదని సూచించారు. మోహన్ రావు. హైదరాబాద్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి సురేష్ బాబు. ప్రతాప్ రెడ్డి. పరిశ్రమ జనరల్ మేనేజర్ బొల్లారం. భారీ పోలీస్ బందోబస్తు మధ్య ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. మాజీ సర్పంచ్ యాదిరెడ్డి. మాజీ ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డి . కిషన్ నాయక్. అరుణ్ కుమార్ రెడ్డి. నరసింహారెడ్డి లక్ష్మణ్ నాయక్. పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ భయపడదు

- ఉపసర్పంచ్ల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు లావుడియా రాములు నాయక్

నవతెలంగాణ నవాబ్ పేట



ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో పైసా కూడా అవినీతి జరగ లేదని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కడిగిన ముత్యాంలా బయటికి వస్తారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కులు,ఉపసర్పంచ్ల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు లావుడియా రాములు నాయక్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రూప్ సింగ్ నాయక్ తో కలిసి శుక్రవారం హైదరాబాద్లోని మాజీ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.సీఎం రేవంత్ రెడ్డికి ఉన్న అవగాహన,ఆయనకు ఉన్న పరిమితమైన జ్ఞానంతో ఇందులో ఏదో కుంభకోణం జరిగిందని అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగనే కనబడ్డట్టు రేవంత్ రెడ్డికి అన్నింట్లో కూడా దొంగతనం జరుగుతదని,అన్నింట్లో పైసలు తింటరనే ఆలోచన ఉండొచ్చు కానీ మాజీ మంత్రి కేటీఆర్ ఒక్క పైసా అవినీతి చేయలేదని రాములు నాయక్ స్పష్టం చేశారు.

దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి

నవతెలంగాణ బాలానగర్



ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శుక్రవారం బాలానగర్ మండల పరిధిలోని గౌతాపూర్ గుట్టపై, పెద్దరేవెల్లి గుట్టపై, ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని భక్తులు తండోప తండాలుగా చేరుకొని పూజలు నిర్వహి ంచారు. అదేవిధంగా గౌతపూర్ గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి దర్శించుకుని యాగాలు నిర్వహించారు. పెద్ద రేవెల్లి గుట్టపై వెలసి ఉన్న చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం శనివారం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ సాది వెంకటరెడ్డి తెలిపారు

ఆరుతడి పద్ధతి ద్వారా వ్యవసాయం చేయాలి

నవతెలంగాణ -మహమ్మదాబాద్



ఆరుతాడి పద్ధతి ద్వారా వ్యవసాయం చేయాలని దానివల్ల రైతులకు నీరు ఆదా తెగుళ్లు అరికట్టవచ్చని సౌ అండ్ రిఫ్ అగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆపరేషన్ హెడ్ మురళిధర్ రావు,యూఏవి టెట్ డ్రోన్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ మనోహర్,ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలో నంచర్ల రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఆరుతడి పద్ధతి ద్వారా వ్యవసాయం చేయాలని దానివల్ల రైతులకు నీరు ఆదా,తెగులు,వేరుకుళ్ళ తెగుళ్ళు తగ్గడం, భూసారం దిగుబడి పెరగడం వంటి లాభాలు ఉంటాయని తెలిపారు.డ్రోన్ తో పెస్టిసైడ్స్ స్ప్రేయింగ్ చేయడం వల్ల తక్కువ టైం తక్కువ శ్రమ ఉంటుందన్నారు. ప్రతి ఒక్క రైతు ఆరు తడి ద్వారా వ్యవసాయం చేయాలని రైతులకు తెలియకపోతే కంపెనీ ఎగ్జిక్యూటివ్ ను సాంప్రదించాలి. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేందర్,పిఎసిఎస్సి చైర్మన్ లక్ష్మినారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కె యం నారాయణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అలవి వలలతో మత్స్యసంపదకు మరణ దండన

అక్రమ వేటకు కృష్ణానది అడ్డాగా మారింది.అలవి వలలతో అప్పుడే పుట్టిన చేపలను సైతం పట్టి ఎండబెట్టి గుట్టు చప్పుడు కాకుండా పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఎండ బెట్టి రాత్రిపూట ఇక్కడి నుండి లారీల్లో తరలించడం పరిపాటిగా మారింది. రాత్రిళ్లు పట్టి పొద్దస్తమానం ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మీడియా అధికారుల కండ్లుగప్పి మత్స్యమాఫియా చేస్తున్న ఆగడాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. పక్క రాష్ట్రం కాకినాడ, రాజమండ్రి, రాయల సీమ వారి ఆగడాలను నియంత్రించి అలవి వలలను అరికట్టకపోతే మునుముందు మత్స్యసంపదను ఆల్బమ్‌లో చూసుకోవాల్సిన దుస్థితి వస్తోందనిప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- మత్స్యవేటలో రాజమండ్రి, కాకినాడ, రాయలసీమ మత్స్యకారులు
- అక్రమాలకు బడా పెట్టుబడిదారుల అండదండలు
- దట్టమైన నల్లమల అడవిలో ఎండబెట్టి రాత్రిపూట తరలిస్తున్న వ్యాపారులు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం చేపల ఉత్పత్తికి ఎంత ప్రయత్నం చేసినా... అలవి వలల వల్ల చేపల ఉత్పత్తి కనుమరుగు అవుతున్నాయి. అధికారులు ఎంత నిఘా పెట్టినా.. బోట్లు, పడవల ద్వారా రాత్రి వేళల్లో అలవి వలలు వేసి సన్నగుడ్డు లాంటి చేపలను పడుతున్నారు, పడవలు, బోట్లు ద్వారా అలవి వలలను వేస్తూ...గుడ్డులాంటి చేపలను పట్టి ఆరుబయట ఎండబెడు తున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెంట్లవెల్లి, చిన్నంబావి, అమరగిరి,సోమశీల, మల్లేశ్వరం,మంచాలకట్ట, ఎముకల్, జట్‌పోల్, జల్‌పాడు, పెదమారు, చిన్నమారు, వెల్లూరు, గుడెం, బెక్కంపెంట, బసవాపురం వంటి ప్రాంతాల దగ్గర అలవి వలల ద్వారా వేట జరుగుతున్నది. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో ఉన్న సుమారు వెయ్యికి పైగా చెరువుల్లో 2.50 కోట్ల చేప పిల్లలను వదలినారు. అయితే ఒక కృష్ణానదిలోనే 50 లక్షల చేప పిల్లలను వదలినారు. కృష్ణానదిలో వదలిన చేప పిల్లలను ఎదగక ముందే అలవి వలల ద్వారా పట్టేస్తున్నారు. అలవి వలలను ప్రభుత్వం నిషేధించినా.. యదేచ్ఛగా ఉపయోగించి వేట కొనసాగిస్తున్నారు.ఒక్కో చేప 2.50 కేజీల నుంచి నాలుగు కేజీల దాక ఎదగాల్సినవి చిన్న చేపలనే బలిచేస్తున్నారు. చిన్న సైజులో ఉన్న చేప పిల్లలు ఒక కిలో 350 పిల్లలు వస్తాయి. అవి పెద్దగా అయితే ఒక చేప 3.50 కేజీలు అయినా..1400 కేజీలు అవుతాయి.ఒక్కో కేజీ 2వందలైనా 2,80,000 ఆదాయం కోల్పోతున్నాం. అయితే చిన్న చేప పిల్లలను అమ్మితే వచ్చేది కేవలం క్వింటాలుకు 35వేలకు మించి రాదు. దీంతో లక్షల రూపాయలు మత్స్య దోపిడితో మనం కోల్పోతున్నాం.మహారాష్ట్ర నుంచి చేపలను పట్టే నిపుణులను రప్పించి ఇక్కడ బోట్లు, అలవి వలలను ఇచ్చి వేటకు సహకరిస్తున్నారు. పక్క రాష్ట్రం నుండి వచ్చిన వారు నది సమీపంలో గుడిసెలు వేసుకొని చేపలను వేటాడి ఆరబెట్టి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. మహారాష్ట్ర, కలకత్త వంటి రాష్ట్రాల నుంచి ఇతర దేశాలకు సైతం ఎగుమతి చేస్తున్నారంటే ఈ దందా ఏ స్థాయిలో ఉందో మనకు తెలుస్తోంది.

చేపలు ఇక అల్బమ్‌లోనే

అలవి వలల నిషేధించేయకపోతే ఇక చేప సంపద ఆల్బంలోనే చూసుకోవాల్సి వస్తోందని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా అలవి వలలను నిషేధించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా.. మత్స్య మాఫియా మాత్రం వేటను ఆపడం లేదు. ముఖ్యంగా రెవెన్యూ పోలీస్, మత్స్యశాఖ అధికారుల కండ్లు గప్పి సాగే ఈ వేటను అరికట్టడానికి అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు. అలసత్వం వహిస్తే... ఇక మత్స్య సంపదను ఆల్బమ్‌లోనే చూసుకోవాల్సి వస్తోందని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

మాట పొట్టలు కొట్టవద్దు

మేము నదిలో యేడాది అంతా చేపలు పడతాం. అయితే అలవి వలల ద్వారా వేట చేయడంతో చేపల సంపద హరించి మూడు నెలలే ఉపాధి లభిస్తోంది. అలవి వలలను నియంత్రించి మాకు ఉపాది లభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

రుద్రయ్య, మత్స్యకారులు, నాగర్‌కర్నూల్

అలవి వలల వేట చట్టవిరుద్ధం

కృష్ణానదిలో గాని చెరువుల్లో గాని అలవి వలలను ఉపయోగించి వేట కొనసాగిస్తే... చర్యలు తప్పవు. ముఖ్యంగా మత్స్యసంపదను ఉపాధిగా ఎంచుకొని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల పొట్టలు కొట్టే అలవి వలలను ప్రభుత్వం నిషేధించింది. అందుకే ఎవరైనా అలవి వలలతో వేట కొనసాగిస్తే.. చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. సమాచారం ఇచ్చి మత్స్యకారులు సహకరించాలని కోరుతున్నాం.

జాన్సీ, ఎడీ, మత్స్యశాఖ నాగర్‌కర్నూల్ జిల్లా

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఆశాలు ధర్నా



మహబూబ్‌నగర్‌లో..



జడ్చర్లలో..

నవతెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్రవ్యాప్తంగా ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ల ముందు ధర్నాలో ఆశలు పెద్ద ఎత్తున నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఆశలకు కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి గారే స్వయంగా ప్రతిపక్ష నాయకుడిగా పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆశాల సమ్మె టెంట్ శిబిరాలకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 18000 ఫిక్స్ వేతనం ఇస్తామని తెలిపారు.సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ మాట్లాడుతూ ఆశలతో వెట్టిచాకిరి చేయించుకోవడం మానుకోవాలన్నారు.ధర్నా అనంతరం ఎమ్మెల్యే పిఏ భరత్ కు విజ్ఞాపన పత్రం ఇచ్చారు. ఆయన ఎమ్మెల్యే గారు వచ్చిన వెంటనే వినతి పత్రం ఇచ్చి సమస్యల గురించి చెప్తానని వాగ్దానం చేశారు ఆశా యూనియన్ నాయకులు సౌజన్య, సునీత ,అనురాధ, మంజుల ,భువనేశ్వరి పాల్గొన్నారు. .

జడ్చర్ల : సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేసిన ఆశా కార్యకర్తలు శుక్రవారం ముట్టడించారు.సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఫిక్స్ వేతనం 18000 ఇస్తామని హామీ ఇచ్చారు, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆశ వర్కర్ల డిమాండ్ చేశారు. డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ఏఎంసీ పిఎన్సి తదితర టార్గెట్స్ ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలి, ఇస్తున్న పారితోషికాలు సగం పెన్షన్ నిర్ణయించాలి ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి, ఆరు నెలలు మెడికల్ సెలవులు ఇవ్వాలి, ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి ఆశాలకు పూనం క్లాత్ తో కూడిన క్వాలిటీ యూనిఫామ్ మరియు ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్ ఇవ్వాలి. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులంటిని ప్రభుత్వం పరిగణంలోకి, తీసుకోవాలి.అనంతరం పత్రాన్ని ఎమ్మెల్యే పిఏకి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్వాల్ రెడ్డికి, కౌన్సిలర్ కుమ్మరి రాజు, ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ రాష్ట్ర నాయకురాలు సావిత్రి అమృత , ఆశ వర్కర్స్ జిల్లా నాయకురాలు,శివలీల ,నిర్మల శ్రీమతమ్మ ,సునీత ,అరుణ, జ్యోతి ,మయూరి, నర్సమ్మ జంగమ్మ అనిత హేమలత ,పుష్ప , సుగుణ పుష్పలత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ల ముందు ధర్నాలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గం లోని మధుసూదన్ రెడ్డి (ఎమ్మెల్యే) క్యాంప్ ఆఫీస్ ముందు ఆశలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు జి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆశలకు కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి గారే స్వయంగా ప్రతిపక్ష నాయకుడిగా పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆశాల సమ్మె టెంట్ శిబిరాలకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 18వేల ఫిక్స్ వేతనం ఇస్తామని చెప్పారని తెలిపారు. కానీ ఇవ్వలేదని తెలిపారు. మట్టి ఖర్చులకు 50,000 ఇస్తామని, కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందని. మేనిఫెస్టోలో పెట్టిందని వాటిని అమలు చేయాలని ఆశలు కోరుతున్నారని గొంతెమ్మ కోరికలు కాదని, వాగ్దానాలు మాత్రమే అమలు పరచాలని వారు కోరుతున్నారన్నారు. ఫిబ్రవరి బడ్జెట్ సమా వేశాల్లో బడ్జెట్ కేటాయించి 18000 ఫిక్స్ వేతనం, ఇతర డిమాండ్లు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఎమ్మెల్యే పిఏ గోవర్ధన్ కు వినతి పత్రం ఇచ్చారు. ఆశా యూనియన్ నాయకురాళ్లు దేవరకద్ర మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి, బాల సరస్వతి ,జయలక్ష్మి, పుష్పలత, కౌకుంట్ల మండలం, మూసాపేట మండలం గౌరీ, నీలమ్మ, అడ్డాకుల శశికళ కళావతి, హైమావతి, ప్రవళిక ,తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ లో ఫ్రెషర్స్ డే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఈ విద్యాసంవత్సరంలో స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పి.జి అటానమస్ కళాశాలలోని పి.జి. కోర్సులైన జువాలజి, కెమిస్ట్రీ , తెలుగు లలో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థినిలకు ఘన స్వాగతం పలుకుతూ జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది.. ఆట పాటలతో పి.జి విద్యార్థులు అలరించారు. ఈ కార్య క్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్ర ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పీ.జి ప్రథమ సంవత్సర విద్యార్థులను స్వాగతించే రోజు ఆనందంతో నిండి ఉంది, అంటూ వారి ఆశ్రాజనక భవిష్యత్తుకోసం నేను వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పి.జి. కో-ఆర్డినేటర్ డాక్టర్. యం. ప్రవీణ్ కుమార్, తెలుగు విభాగాధిపతి డాక్టర్. ఎన్. లక్ష్మీ నరసింహ్మారావు, కెమిస్ట్రీ విభాగాధిపతి అనిత, అధ్యాపకులైన డాక్టర్. హరిబాబు, శ్రీలత, నసీమ్ భాను, అదిబాతాజ్, ప్రభాకర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

కొల్లూరును బాలానగర్‌లోనే కొనసాగాలి



నవతెలంగాణ- బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం నవ పేట మండలంలో ఉన్న కొల్లూరు గ్రామాన్ని మండలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. నిరసనగా బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల, వీరన్న పల్లి, బండపల్లి, ఈదమ్మగడ్డ తండా గ్రామపంచాయతీలను కొల్లూరు మండలం లో చేర్చరాదని మూడు గ్రామ పంచాయతీల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఎంతో పెద్ద గ్రామపంచాయతీ అయినా మూడు గ్రామపంచాయతీలను బాలానగర్ మండలం నుంచి మార్చే ప్రసక్తే లేదని ఒడిత్యాల మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్. వీరన్నపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు. ఈదమ్మ గడ్డ మాజీ సర్పంచ్ దేవుజా నాయక్, మాజీ ఎంపీ టీజీ శంకర్ నాయక్, పలువురు తహసీల్దార్ కు వినతి పత్రాలు అందజేశారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి, ఎ. రాములు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఈనెల 25 నుండి 28 వరకు జరిగే సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎ. రాములు పిలుపు నిచ్చారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలో 25న జరిగే బారీ బహింరగ సభకు కార్యకర్తలు, నాయకులు, సానుబూతి పరులు అత్యధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. సభలకు సీపీఎం అఖిల భారత నాయకులు హాజరు అవుతున్నారని ఆయన కోరారు. రాష్ట్రంలో కేంద్రంలో జరుగుతున్న సామాజిక ఆర్థిక పరిస్థితులపై సభలో చర్చ జరుగుతుందని ఆయన అన్నారు.

పండుగ సెలవులు ప్రజలు జాగ్రత్త: ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

సంక్రాంతి పండుగ సెలవులకు వెళ్లే వారు దిగువ తెలిపిన పోలీసుల సూచనలు పాటించవలెనని జిల్లా ఎస్పీ డి. జానకి ఒక ప్రకటనలో తెలిపారు.. ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లో పెట్టి వెళ్లాలని తెలిపారు. ఊరెళ్తున్నామన్నా విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు పెట్టద్దని, డోర్స్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టం వాడాలని సూచించారు. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని తెలిపారు..ఇంటికి సీసీ కెమెరాలు వున్నవారు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు చూసుకుంటు ఉండాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీస్ వారికి తెలియజేయాలని తెలిపారు. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ గుర్తించుకొని, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం చేస్తుంటారని,. అందుకని కొత్తవారి పై నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

రెండో రోజు కెపీఎల్ టోర్నీలో రన్ మేకర్స్ విజయం

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల పరిధిలోని కొల్లూరు ప్రీమియం లీగ్ టోర్నీలో జరుగుతున్న టోర్నీలో భాగంగా శుక్రవారం జరిగిన హోరాహోరీగా పోటీలలో రన్ మేకర్స్ టీం విజయం సాధించింది .ఐదు రోజుల టోర్నీ లో భాగంగా రన్ మేకర్స్ టీం విజయం సాధించడంతో వచ్చే టీమ్లతో పోటీ పడడానికి తాము బలంగా ఉన్నామని గెలుపుతో మరింత ధైర్యంగా విజయం కోసం కృషి చేస్తామని టోర్నీ కైవసం చేసుకునే అవకాశం ఉన్నట్టు జట్టు టీం కెప్టెన్ శ్రీకాంత్ చారి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేపీఎల్ టోర్నీకి సహాయ సహకారాలు అందిస్తున్న నాయకులకు క్రీడాభిమానులకు క్రీడాకారులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సింహ చారి రామకృష్ణ కృష్ణ శ్రీనివాస్ మల్లేష్ బాలకృష్ణ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా, మూడు రోజుల జైలు

నవతెలంగాణ- నవాబ్ పేట

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 5000వేల జరిమానా మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ జిల్లా కోర్టు తీర్పు.సంబంధించిన కేసు వివరాల ప్రకారం మాందవద రామచంద్రయ్య తండ్రి అంజయ్య నవాబ్ పేట్ గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం తాగి తన మోటార్ సైకిల్ నడుపుతుండగా నవాభపేట్ ఎస్సై ఎం విక్రమ్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేస్తుండగా నవాబ్ పేటలో దొరికడంతో శుక్రవారం రోజు మాందవాద రామచంద్రయ్యను ఎస్ ఐ విక్రమ్ ఆదేశాల మేరకు రాజు గౌడ్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ మహబూబ్‌నగర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్ శశిధర్ ముందు ప్రవేశపెట్టగా 2 రోజుల జైలు శిక్ష ఐదు వేలు జరిమానా విధించారు. 5000 రూపాయలు జరిమానా కట్టనందున మరొక ఒక రోజు జైలు శిక్ష విధించి మొత్తం 3 రోజుల జైలు శిక్ష విధించిమాని ఎస్సై విక్రమ్ తెలిపారు.

పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

నవతెలంగాణ- నవాబ్ పేట..



ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదా రులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని ఎంపీడీవో జయరాం నాయక్, అన్నారు.మండల పరిధిలోని కారు కొండ గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల స్థలాలను శుక్రవారం ఎంపీడీవో జయరాం నాయక్, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని రెండో సారి సూపర్ చెకప్ అని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆన్లైన్ విధానంతో సరైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు రెండో సారి సూపర్ చెకప్ పరిశీలించారు. ఇప్పటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు కళాజాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు దశరథ్ నాయక్, రామకృష్ణ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

శ్రీరంగనాయకస్వామి దర్శనం చేసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



నవతెలంగాణ పెబ్బేరు

శ్రీరంగాపురం మండల కేంద్రం నందు గల శ్రీరంగనాయక స్వామి దేవాలయంను వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి దంపతులు సందర్శించారు. అన్నవరం వైకుంఠ ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారం దర్శనం మోక్షం మార్గం సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవడం జరిగింది. వైకుంఠ ఉత్తర ద్వారం దర్శనం సందర్భంగా వివిధ ప్రాంతాల ప్రజలు ఆలయాన్ని చేరుకొని భక్తులు స్వామి వారిని అధిక సంఖ్యలో దర్శించుకోవడం జరిగింది.ఇ కార్యక్రమంలోపెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగాపురం నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, పలుస రాజ గౌడు, ఈరపాగ కురుమన్న, బలరాం నాయక్, దడగుంట మల్లేష్ యాదవ్, వెళ్టూరి విజయ్ కుమార్ రెడ్డి, అంకె వెంకటయ్య నాయకులు,కార్యకర్తలు మేఘున్న బలగం పాల్గొనడం జరిగింది.ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనాలు పెబ్బేరు పురపాలక కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం లో, కిష్టారెడ్డిపేట వేణుగోపాలస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు ఉత్తర ద్వారా చేసుకున్నారు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వనపర్తి జిల్లాలో చైనా మంజా నిషేధం

- నిబంధనలకు విరుద్ధంగా విక్రయించిన వినియోగించిన చట్టపరమైన చర్యలు
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి జిల్లా పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించామని, జిల్లాలో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారన్నారు.అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించామనిఎస్పీ పేర్కొన్నారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమేన్నన్నారు. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుందని తెలిపారు.ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని సూచించారు.అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చండి :ఏఐవైఎఫ్

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి కుతుబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలను ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి సందర్శించారు. పాఠశాలలో 125 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని కుతుబ్ తెలిపారు. వీరికి సరిపడ ఉపాధ్యాయులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పాఠశాలలో ఉర్దూ మీడియం స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని విద్యార్థులు ఉపాధ్యాయులు తమతో తెలిపారని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు యూనూస్, రవి, సమీర్, వసీం పాల్గొన్నారు.

వివిధ కార్యక్రమాలలో ఎమ్మెల్యే..




నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు., ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం వివిధ కార్యక్రమాలలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. బీజేపీ క్యాంప్ నందు 20 లక్షల రూపాయల విలువగల ఆక్సిజన్ పార్కును ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీలో 68 లక్షల రూపాయలతో మున్సిపల్ పార్కును ప్రారంభించారు .చెట్లు నాటడం జరిగింది.అనంతరం అమరచింత రోడ్డు నుండి శ్రీరామ్ నగర్ స్టేషన్ రోడ్డు వరకు 150 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైట్లు ప్రారంభించారు. అనంతరం ఏపీడిఓ కార్యాలయం నందు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, రవికుమార్ ,కమిషనర్ శశిధర్, మున్సిపల్ కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, మండల తహసీల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో శ్రీరామ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు,పరమేష్,రహమతుల్లా మొగలి,గంగాధర్‌గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం తల్లి లాంటిది...

నవతెలంగాణ పెబ్బేరు



పుస్తకం తల్లి లాంటిదని ప్రముఖ కవి జనాజ్వాల అన్నారు.శుక్రవారం మండలం లోని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లైబ్రరీని సందర్శించిన ప్రముఖ కవి జనజ్వాల. ఈ సందర్భంగా విద్యార్థులతో జనజ్వాల మాట్లాడుతూ పుస్తకం తల్లి లాంటిది, ప్రతి విద్యార్థి పుస్తకాలు చదివే అలవాట్లు చేసుకోవాలన్నారు. గాంధీజీ, అంబేద్కర్, లాంటి గొప్ప నాయకులు అందరు పుస్తకాలు చదవడం వల్ల గొప్ప నాయకులు అయ్యారు.మీ స్కూల్ లైబ్రరీ లోని కథల పుస్తకాలు, జాతీయ నాయకుల జీవిత చరిత్ర పుస్తకాలు చదవండి. విద్యార్థులు చదివిన పుస్తకాలు గుర్చి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఈశ్వర్ రెడ్డి శ్రీధర్ ఇందిరమ్మ బాలమ్మ రమేష్ ఆంజనేయులు శివాని పాల్గొన్నారు.

వివిధ పాఠశాలలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు అమరచింత మండల కేంద్రాలలో శుక్రవారం వివిధ పాఠశాలలు కళాశాలలు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని శ్రీవారి హై స్కూల్ నందు జరిగిన పోటీలలో ప్రతిభ బహుమతి శరణ్య సంతోషి బహుమతి వరలక్ష్మి శరన్ రోజా గెలుపొందారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా ముగ్గుల పోటీలు నిర్వహించారు. అమరచింత మండల కేంద్రంలో దేశాయి ప్రకాశ్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల భూమి హక్కులను కాలరాయొద్దు

- 506 ఎకరాల్లో తరాలుగా 153 మంది రైతులు
- ప్రతి గిరిజన రైతుకు భూమి పట్టాలనివ్వాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు



నవతెలంగాణ-వనపర్తి

తరతరాలుగా భూమిని సాగు చేస్తున్న గిరిజనుల భూమి హక్కులను ప్రభుత్వాలు కాలరాయొద్దని, సాగు చేస్తున్న భూమికి పట్టాలను వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండలం మామిడిమాడ గ్రామ శివారులోని భూములను సాగు చేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బాధిత రైతులతోపాటు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కర్నే తండా నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు 23 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు, ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఎస్. అజయ్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ, మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ తో పాటు 200 మంది గిరిజనులు పాదయాత్ర చేపట్టగా వారికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి పాల్గొని ప్రసంగించారు. ఈ పాదయాత్రకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 150 ఏండ్లుగా గిరిజనులు భూములు సాగు చేసుకుంటున్నారన్నారు. అని నేటి వరకు వారికి ఏ ప్రభుత్వం కూడా పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో 23 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. వనపర్తి జిల్లా జిల్లా ఘనపురం మండలంలోని కర్నే తాండ నుండి వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగిందన్నారు. మామిడిమాడ శివారు లోని వెనికి తాండ, మేడి బావి తాండ, ముందరి తండా, కర్నే తండా, ఆముదం బండ తండా, చిన్న పీరు తండా, నిత్య తండా, భీముని తండాల గిరిజనులు తరాల నుండి వ్యవసాయ భూమి సాగు చేస్తున్నారని తెలిపారు. కానీ నేటికీ గిరిజనులకు పట్టాలు ప్రభుత్వ అధికారులకు సిగ్గుచేటన్నారు. రాజశేఖర్ బహదూర్ వనపర్తి సంస్థాన్ ఆఫీసుల పేరుతో 460 ఎకరాల భూమి ఉండడం సీలింగ్ చట్టానికి వ్యతిరేకం అని ఆయన దుయ్యబట్టారు. ఉమ్మడి రాష్ట్రంలోని సీలింగ్ యాక్ట్ ప్రకారం ఒక కుటుంబానికి 53 ఎకరాల కంటే ఎక్కువ ఉండకూడదనే నిబంధన ఉందన్నారు. అయినా ఆయన పేరుపై 460 ఎకరాలు భూమి ఉండడం చట్టాలకు వ్యతిరేకమని ఆయన ఎద్దేవ చేశారు. 150 ఏళ్లుగా లంబాడ గిరిజనులు భూములు సాగు చేసుకుంటున్నాప్పటికీ నేటి వరకు పట్టాలు ఇవ్వకపోవడం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమేనని ఘాటుగా విమర్శించారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలోను, ప్రస్తుత కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి అయినా ఇందిరమ్మ రాజ్యంలోనూ గిరిజనుల లంబాడాల పట్ల సాగు భూములకు పట్టాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం తగదని హితవు పలికారు. సర్వే నెంబర్ 369 నుంచి 414 నెంబర్ల వరకు 463 ఎకరాల భూమిలో 153 కుటుంబాలు సాగు చేస్తున్న పట్టాలి వందని కొన్ని ఏళ్ళుగా వేచి చూస్తున్నారన్నారు. పట్టాలు ఇవ్వకుండా గిరిజన లంబాడాల పట్ల అమానుషంగా ప్రవర్తించడం సరికాదన్నారు. మాజీమంత్రి, ప్రస్తుత ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘా రెడ్డిలు తక్షణమే స్పందించి సాగు చేసుకున్న గిరిజన లంబాడ భూములకు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 26వ తేదీ లోపు సాగు చేసుకుంటున్న గిరిజన కుటుంబాలను ఇంటికి పట్టాలు పంపిణీ చేసి రైతుబంధు వర్తించే విధంగా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నా అధికారుల తీరులో మార్పు కనబడడం లేదని ఎద్దేవా చేశారు. ఈ అంశంపై త్వరలో ముఖ్యమంత్రిని కలవనున్నట్లు ఆయన తెలిపారు. గిరిజనులకు పట్టాలి ఇవ్వకపోవడం వల్ల రైతుబంధు, రైతు బీమా, వివిధ రైతు సంక్షేమ పథకాలకు గిరిజనులు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలను ఒక వేదికపైకి తీసుకువచ్చి రైతుల న్యాయమైన పోరాటం, భూమి పట్టాలు సాధించేవరకు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం ఏవో, ఆర్డీవోల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లామని తెలిపారు. వారు స్పందించకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి, రెవెన్యూశాఖ మంత్రికి ఈ సమస్యను విన్నవించే విధంగా ప్రయత్నిస్తామన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమం పెద్ద ఎత్తున చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ పాషా, గిరిజన సంఘం జిల్లా నాయకులు సక్కునాయక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కురుమయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి మద్దతు తెలియజేసి మాట్లాడారు. ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు మైబు స్వామి తన మాటలతో పాటలతో పాదయాత్ర బృందాన్ని ఉత్సాహపరిచారు.





ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ. 18 వేలు నిర్ణయించాలి

- ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చమ్మ, సునీత
- ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ వనపర్తి

ఆశ వర్కర్లకు ఫిబ్రవరి బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్ వేతనం రూ.18000గా నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చమ్మ, సునీత లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన ఆశా కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే పి ఏ, కాంగ్రెస్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాజు, బుచ్చమ్మ, సునీత లు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాలలో నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు పిఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఏఎన్ఎం పూర్తిచేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టులో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. గత ప్రభుత్వంలో చేసిన 15 రోజుల సమ్మె హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, డిసెంబర్ 10న ఆరోగ్య కమిషనర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఆశాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఆశల అంత్యక్రియలకు (మట్టి ఖర్చులు) 50 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. పండగ సెలవులు, ఆదివారం సెలవులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు చెల్లించాలని విన్నవించారు. జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని, ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలన్నారు. ఆరు నెలలు మెడికల్ సెలవులు ఇవ్వాలని కోరారు. ఆశాలతో పారితోషకం లేని పనులు చేయించరాదని, అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించి అధికారుల వేధింపులు అరికట్టాలన్నారు. పెండింగ్ లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి భాగ్య, జిల్లా నాయకులు గిరిజ, దేవమ్మ, సుజాత శ్యామల అరుణ మంజుల అనిత నారాయణమ్మ జ్యోతి చెన్నమ్మ వనపర్తి నియోజకవర్గంలో ఉన్న ఆశ వర్కర్లు పాల్గొన్నారు.





పండగ పూట పస్తులేనా

- డీడీఎన్ అర్చకులు వేత్తనాలు వెంటనే విడుదల చేయాలి
- వనపర్తి జిల్లా డీడీఎన్ అధ్యక్షులు పివి లక్ష్మీకాంతాచార్యులు

నవతెలంగాణ- పెబ్బేరు

అర్చకులు పండగ పూట పస్తులు ఉండాలా అని ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు పీవీ లక్ష్మీకాంతా చార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ధూప దీప నైవేద్య అర్చకము గత మూడు నెలలుగా వేతనం లేక అనేక ఇబ్బందులు గురి అవుతున్నారు అని అన్నారు. సంక్రాంతి పండుగ రావడం వలన పిల్లలకు కొత్త బట్టలు కొనలేని పరిస్థితుల్లో ఉన్నాం అని, పండుగలకు కిరాణం తెచ్చుకుందాం అన్న అప్పుకూడ ఇచ్చేవారు లేరని, గత మూడు నెలలగా ధూప దీప నైవేద్యాలకు చేసిన అప్పే ఇంతవరకు ఇవ్వలేదుఅని, కొత్తగా అప్పు ఇచ్చేది లేదని దుకాణా దారులు చెబుతున్నారని అందువల్ల అర్చకులు ఆవేదన చెందుతున్నారు అన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే అనేకమార్లు దేవాదాయశాఖ కమిషనర్ కు కలిసిన అర్చకుల వేతన కష్టాలు తీరలేదని జిల్లాలో అర్చక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ వహించి డి డి ఎన్ అర్చకులు వేతనాలు వెంటనే విడుదల అయ్యే విధంగా చేయాలని సంక్రాంతి పండుగ జరుపుకునే విధంగా సహకరించాలని వనపర్తి జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం దేవాదాయ శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

తిరుమలలో వైకుంఠ ఏకాదశి వేడుకలు



నవతెలంగాణ - మదనాపురం

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మదనాపురం మండల నాయకులు శుక్రవారం నాడు వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు, దంతనూరు ప్రవీణ్ రెడ్డి, చీర్ల శ్రీనివాసులు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి మహేష్

నవతెలంగాణ-వనపర్తి



ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డికోకుల మహేష్ డిమాండ్ చేశారు. యూత్ డిక్లరేషన్ హామీలములతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా యువతకి యూత్ డిక్లరేషన్ పేరుతో 5 హామీలను ఇచ్చిందన్నారు . ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ ద్వారా నియామకాలు చేపడతామని, నిరుద్యోగ భృతి 4000 రూ,,లు ఇస్తామని చెప్పిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిందన్నారు. కానీ ఇప్పటి వరకు యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయలేదన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించారే తప్ప దాని ప్రకారం అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచాలనే ప్రతిపాదన చేస్తుందన్నారు. దీంతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా తీవ్రమైన అన్యాయం జరుగుతున్నదన్నారు. గత 10 ఏండ్ల నుండి నిరుద్యోగ యువత ఉద్యోగాలకై ప్రీపేర్ అవుతున్నారని, కావున రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వ పదవి విరమణ వయస్సును పెంచాలనే ప్రతిపాదన ను ఉపసంహరించుకోవాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) వనపర్తి జిల్లా కమిటి డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివైఎఫ్ఐ నాయకులు కమలాకర్, చంటి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా :ఎమ్మెల్యే

నవతెలంగాణ- ఆత్మకూరు



ఈ ప్రాంత అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి విలేకరులతో మాట్లాడుతూ...ఈ ప్రాంత అభివృద్ధికి నా బొద్దుగా కృషి చేస్తానని చెప్పారు. ప్రతి ఒక్కరికి మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా భవిష్యత్తులో మూడు నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీలకు తగిరా భవిష్యత్తు ప్రణాళికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఒక నియోజకవర్గానికి దాదాపు 20 కోట్ల చొప్పున అభివృద్ధి పరిచేందుకు కమిషనర్ సిరిదేవి గారికి ప్రణాళిక పంపడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని త్వరలోనే హాస్పిటల్ శంకుస్థాపన చేయడం జరుగుతుందని గాంధీ చౌప్పునందు డ్రైనేజీ సమస్య ఉన్నందున వాటిక నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని మంజూరు కావడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా జాతర మైదానంలో 12 లక్షల లీటర్లతో నీటి ట్యాంకు మంజూరు కోసం జరిగిందని మంజూరు కావడం జరిగిందని వాటిని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతం యొక్క ముఖ్య డిమాండ్ పోయినటువంటి రెవెన్యూ డివిజన్ ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దగ్గర ప్రాజెక్టు పరమేశ్వర స్వామి చెరువు అభివృద్ధి అనేక మౌలిక సదుపాయాల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, కమిషనర్ శశిధర్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, తులసి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అచ్చంపేట పట్టణంలోని నాగర్‌కర్నూల్ రోడ్డు వైపున ఈద్గా దగ్గర ఉన్న సర్వే నెంబర్ 293లో నాలుగు ఎకరాల 32 గుంటల ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతంగా తప్పుడు ధృవీకరణ పత్రాలతో ప్రైవేట్ వ్యక్తుల పేరా భూమి పట్టా చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని, అట్టి భూమిని నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్ కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి చంద్రశేఖర్‌ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలోని నాగర్‌కర్నూల్ రోడ్డు ఈద్గా దగ్గర ఉన్న సర్వే నెంబరు 293లో 4 ఎకరాల 32 గుంటల భూమి 13 దాకా ప్రభుత్వ భూమి అధికారికంగా రికార్డులలో నమోదయి ఉందని, అట్టి భూమిని తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించి కొందరు రియల్ ఎస్టేట్ దారులు అక్రమంగా భూమిని పట్టాలు చేయించుకున్నారని అన్నారు. 1954 నుంచి 2013 వరకు రికార్డులో అధికారికంగా ప్రభుత్వ భూమి గానే నమోదయి ఉందన్నారు. అట్టి భూమిని ప్రైవేటు వ్యక్తుల పేరా మార్చిన రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆ భూమిని ప్రైవేటు వ్యక్తులు మా పేరా భూమి ఉందని లే అవుట్‌గా మార్చి రియల్ ఎస్టేట్ దందాకు తెర లేపారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెయిన్ రోడ్డు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి కోట్ల రూపాయల విలువల గల భూమి అని అట్టి భూమిని ప్రైవేటు వ్యక్తుల చేయరా ఎట్లా అయిందని అధికారులను వారు ప్రశ్నించారు. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేసి ఆ స్థలాన్ని కాపాడాలన్నారు. ప్రభుత్వ భూమిని అధికారులు రక్షించకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆ భూమిని స్వాధీన పరచుకొని నిరుపేదలందరికీ గుడిసెలు వేయిస్తామని అధికారులను వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు శంకర్‌నాయక్, లక్ష్మణ్, శివవర్మ, తారా సింగ్, మధు, సయ్యద్, సురేష్, బాలునాయక్, కురుమయ్య ఉన్నారు.

విద్యార్థినీలకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ విద్యార్థులకు రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థులకు ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా మందులు, ఐరన్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. మొత్తం 250 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ తారాసింగ్, ల్యాబ్ టెక్నీషియన్స్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మోక్తాల వెంకటేష్, క్లబ్ సీనియర్ మెంబర్స్ గోపి శెట్టి, నరసింహా రావు, మండికారి బాలాజీ, పోలిశెట్టి నరేష్, వాడకట్టు వినోద్ కుమార్ ఆశా కార్యకర్తలు ఉన్నారు.

గట్టుకాడిపల్లిని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి : గ్రామస్తులు



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలంలోని గట్టుకాడిపల్లి గ్రామాన్ని గ్రామ పంచాయతీ చెయ్యాలని గ్రామం పేరు మార్చాలని శుక్రవారం గ్రామస్తులు ఎంపీడీవో కార్యాలయం ముందు ప్లకార్డులతో నిరసన చేశారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామం ఏర్పడి 100ఏళ్లు అయినప్పటికీ.ఈరోజు వరకు ఉప్పునుంతల గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతుందన్నారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా ఉప్పునుంతల పోవాల్సివస్తుందని మా గ్రామంలో అన్ని కులస్థుల ప్రజలున్నారు. మా గ్రామ జనాభా 340కి పైగా ఓటర్లు ఉన్నారని గత ప్రభుత్వంలో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు కొరకు అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారన్నారు. అదేవిధంగా మా గ్రామం పేరు గట్టుకాడిపల్లి అని రేషన్ కార్డులలో, ఆధార్ కార్డులలో విద్యార్థులు చదువుకునే సర్టిఫికేట్లలో ఉన్నది. విద్యార్థులకు ప్రభుత్వ పథకాలకు అప్లై చేస్తున్నప్పుడు మాత్రం గ్రామం పేరు నర్సింగాపూర్ పేరు వస్తుందని, అధికారులు మీ గ్రామం పేరు ఆన్‌లైన్‌లో లేదని రిజెక్టు చేస్తున్నారు. అధికారులు మా గ్రామం పేరు గట్టుకాడిపల్లి ఉండే విధంగా ఆన్‌లైన్ మార్పిడి చేపియగలరని, గట్టుకాడిపల్లిని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. మా గ్రామాన్ని గ్రామపంచాయతీగా చేసి ఆన్‌లైన్‌లో నర్సింగాపూర్ పేరు తీసివేసి గట్టుకాడిపల్లి అని పేరు ఆన్‌లైన్‌లో కూడా వచ్చే విధంగా చేయాలని కోరారు.

'ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్క బందీగా నిర్వహించాలి'



నవతెలంగాణ-వెల్దండ

గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా బందీగా నిర్వహించాలని పంచాయతీరాజ్ జిల్లా ఉప కార్యనిర్వాహణ అధికారి గోపాల్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై మండల పంచాయతీ కార్యదర్శులుకు, ఇతర సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యపాల్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి లక్ష్మణ్, ఇంచార్జ్ సూపర్డెంట్ రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

వాకిటి బాలకిష్టయ్య తన పాఠశాల విద్యార్థులకు కానుకగా ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని సింగోటం గ్రామంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత నెల వరకు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి కొన్నిరోజుల క్రితం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా బాలకిష్టయ్య 100 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చు రూ.20వేల పుస్తకాల బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు బృంగి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల పట్ల ఉన్న అభిమానంతో సొంత ఊరి పట్ల ఉన్న మమకారంతో పదవీ విరమణ అనంతరం కూడా పిల్లల అభ్యున్నతి గురించే ఆలోచించి బ్యాగ్‌ల పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రావ్య, గీత, సతీష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా రూ.15వేలు వెంటనే ఇవ్వాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

రైతు భరోసా రూ.15వేలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ క్రాస్ రోడ్‌లో కమిటీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సి.బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎకరాకు సంవత్సరానికి రూ.15వేలు ఇస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా వానాకాలం, యాసంగి మొత్తం కలిపి ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని రైతాంగం కోరుతుంటే ఎకరాకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రూ.15వేలు వెంటనే రైతుల అకౌంట్‌లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశీయ నాయక్, సహాయ కార్యదర్శి నాగరాజు గౌడు, శ్రీనివాసరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, లక్ష్మయ్య, ఎండి.మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా భవన్ ముట్టడిస్తాం

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించిన ఆశా కార్యకర్తలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా భవన్ ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీని వెంటనే నిలుపుకోవాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశా కార్యకర్తలు ముట్టడించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు చెల్లిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల అయిపోయిన తర్వాత ఆ మాట తప్పిందన్నారు. అధికారంలోకి రాకముందుకు సమ్మె చేస్తున్న టెంట్ల దగ్గరికి వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నాయకులు ప్రజాప్రతినిధులు ఎక్కడికి వెళ్లారని ఆయన ప్రశ్నించారు. గత నెల





డిసెంబర్‌లో సమస్యలు పరిష్కరించాలని ఛలో కమీషనరేట్ పిలుపునిస్తే ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారు. హైదరాబాద్ మహాధర్నా నిర్వహిస్తున్న సందర్భంగా ఆరోగ్యశాఖ కమిషనర్ ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి దగ్గరికి ఫైల్ తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని చెప్పిన అధికారులు సమస్యలు ఎందుకు పరిష్కరించలేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని, ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం అమలు చేయకపోతే ప్రజాభవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చెన్నమ్మ, ఉపాధ్యక్షురాలు వసుంధర, కృష్ణవేణి, వరలక్ష్మి, సువర్ణ, మానస, జయశ్రీ, లక్ష్మి, గౌరమ్మ, చంద్రకళ, బాలమణి, జయమ్మ, శోభ, విజయనీల తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు న్యాయం చేయాలని కోరుతూ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు శుక్రవారం నిరసనకుదిగారు.



అనంతరం సమస్యలతో కూడినటువంటి వినతిపత్రాన్ని అసెంబ్లీలో ఆశాల సమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యే తిరుపతి వెళ్లినందున కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్‌కి అందజేశారు. ధర్నాకు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశురాములు, బహుజన నాయకులు కానుగుల జంగయ్య మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న, జిల్లా నాయకురాలు రాఫికా సుల్తానా, చంద్రకళ, నర్మదా, సుభద్ర, వసంత, అనిత, సుజాత, విమల, మాధవి, కవిత, అనిత, అలివేలు, గౌరీ, నాగమణి, గీతా పాల్గొన్నారు.

కొల్లాపూర్ : ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి పాదయాత్రగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆశా వర్కర్లతో కలిసి క్యాంపు కార్యాలయ సిబ్బంది రమేష్‌కి ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివ లీల, గౌరమ్మ, వీపనగండ్ల ఆశా నాయకురాలు సుజాత, చిన్నంబావి ఆశా నాయకురాలు లక్ష్మీదేవి, ఓకుల, వెంకటమ్మ, శివ లీల, మమత, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెదకతపల్లి, చిన్నంబాయి, వీపనగండ్ల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ విద్య ఉన్నత చదువులకు పునాది

- జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ



నవతెలంగాణ-బల్మూరు

ఇంటర్ విద్య ఉన్నత చదువులకు పునాదిగా నిలుస్తుందని, అందుకు విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు ఇంటర్ ఫలితాలపై దృష్టి పెట్టాలని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. మండల పరిధిలోని కొండనాగుల జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కళాశాల తనిఖీ అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్చి నెలలో జరిగే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించేందుకు విద్యార్థులకు దిశ నిర్దేశం ఎంచుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు సంతరించుకుంటున్నాయని, విద్యార్థులు డ్రాప్ అవుట్ రేటును తగ్గించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తప్పనిసరిగా ఒత్తిడి తగ్గించుకోవడానికి ధ్యానం, యోగ నిత్యం చేయాలని దానివల్ల మేధస్సు ఉత్తేజితం అవుతుందని.. విద్యార్థులు డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులకు సహకరిస్తూ మీ లక్ష్యాన్ని సాధించే దిశగా నిర్విరామంగా ప్రయత్నం చేయాలన్నారు. కళాశాలలోని విద్యార్థి శివ గీసిన డ్రాయింగ్‌ని చూసి అభినందించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ ఉపాధి పొందే అవకాశాలున్నాయని, వాటితో పాటు రానున్న ప్రభుత్వ నోటిఫికేషన్‌లో ఉద్యోగాలు పొందవచ్చని సూచించారు. అనంతరం కళాశాలలోని అన్ని రికార్డులను పరిశీలించి, అధ్యాపకులతో మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, తద్వారా మన జిల్లా ఉత్తీర్ణత శాతాన్ని అగ్రస్థానంలో నిలపాలని ఆదేశించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సైదులు, కళాశాల సీనియర్ అధ్యాపకులు, శేఖర్, శోభారాణి, అనిత, లైబ్రేరియన్ సయ్యద్, సీనియర్ అసిస్టెంట్ అంజనేయులు, అధ్యాపకులు శ్రీను, మల్లేష్, కృష్ణ, భార్గవి, సత్యం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలలో చిన్నారి విద్యార్థులు శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్స్ బాలు, భాగ్యలక్ష్మి, లలితా, స్వరూప, శేఖర్ రెడ్డిలు తెలిపారు. చిన్నారులతో రైతు వేషధారణ, హరిదాసు, భోగిపల్ల శిరోధారం, రంగవల్లి పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు వారు తెలిపారు. చిన్నారి విద్యార్థుల సంక్రాంతి వేషధారణలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో గల గ్లోబల్ అక్షరాభ్యాస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ వేషధారణలో భాగంగా హరిదాసులుగా నవదీప్, విష్ణు తేజ, గోదాదేవిగా మహేశ్వరి, రైతులుగా రితిక్, సాత్విక్, ప్రణీతలు మిగిలిన విద్యార్థినీ విద్యార్థులు చూడముచ్చటగా వేషధారణలో కనిపించారు. పాఠశాలలో సంక్రాంతి భోగి మంటలు, డాన్సులు, కోలాటం, రంగవల్లులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరుణాకర్, అడ్వకేట్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఉన్నారు.





పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ స్కూల్‌లో సంక్రాంతి పండుగ వేడుకలను స్కూల్ యజమాన్యం, విద్యార్థులు జరుపుకున్నట్లు స్కూల్ కరెస్పాండెంట్ రఘుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రితిరాజ్, డైరెక్టర్ కర్నాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ ముంగిట సంక్రాంతి శోభను ఉట్టిపడేలా ముగ్గులను, బొమ్మెమ్మలను, పల్లెటూరు వాతావరణం ప్రతిభంభించేలా పూరి గుడిసెలను చెట్లను విద్యార్థులచేత ఏర్పాటు చేయించి కండ్లకు కట్టేలా ఏర్పాటు చేయించి సూపర్ లను అబ్బురపరిచారు. అనంతరం ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కర్నాకర్ రెడ్డి, నరసింహ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ముక్కోటి ఏకాదశి పండుగ కోటి ఏకాదశి పండుగ సందర్భంగా శుక్రవారం మండలంలోని పెద్దకొత్తపల్లి, చంద్రకల్, వెన్నచర్ల, సాతాపూర్, దేవుని తిరుమలాపూర్ తదిత గ్రామాలలో ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా దేవాలయాలు భక్తుల సందడితో కిటకిటలాడాయి. అదేవిధంగా తీరితే తిరుపతి తీరకపోతే తిరుమలాపూర్ అనే సామెతకు అనుగుణంగా మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో వెలిసిన భూనీల సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వచ్చి కూలీల వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ ప్రాంగణలో దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలను నిర్వహించారు. ఈ సామూహిక వ్రతాలలో గ్రామ మాజీ సర్పంచ్ వన్నేజుల సత్యం దంపతులు, మాజీ ఎంపీటీసీ ప్రతాప రెడ్డి దంపతులు, అలాగే మరికల్ వార్డు సభ్యులు కొల్లి ఈశ్వర్ దంపతులు, పలు పలువురు వ్రతాలలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వడ్డేమోని శ్రీనివాసులు, వార్డు సభ్యులు బొల్లె విష్ణు, పుట్ట అంజనేయులు, ఎనుముల సుధాకర్, ఎనుముల సువర్ణ, పుట్ట బక్కయ్య భాగి చంద్రశేఖర్, దుర్గ రాముడు భక్తులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ పట్టణంలోని బండాయగుట్ట వెంకటేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని వైకుంఠ ద్వారం ద్వారా కొల్లాపూర్ కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ దర్శనం చేసుకున్నారు. అనంతరం



కొల్లాపూర్ పట్టణంలో బండాయగుట్ట వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వంగ రాజశేఖర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పట్టణ ప్రజలకు, మహిళలకు, చిన్నారులకు, భక్తులకు వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని మామిళ్ళపల్లి అతి పురాతన ప్రసిద్ధిగాంచిన ఉత్తర ముఖ ద్వార లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నూతన చైర్మన్ నరసింహారావు దగ్గరుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించారు. కమిటీ సభ్యులు గణేష్ గౌడ్, మాజీ ఉత్సవ చైర్మన్ రాజల్ రావు, నాయకులు గోవర్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మేఘారెడ్డి భక్తులు పాల్గొన్నారు.

'విద్యారంగం అభివృద్ధికి టీఎస్ యూటీఎఫ్ కృషి'

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

విద్యారంగం అభివృద్ధికి టీఎస్‌యూటీఎఫ్ కృషి చేస్తుందని తహసీల్దార్ విష్ణువర్ధన్ రావు, మండల విద్యాధికారి ఇమ్మానుయేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్ఐడీ పాఠశాల ఆవరణలో టీఎస్ యూటీఎఫ్-2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో, ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణలో టీఎస్ యూటీఎఫ్ ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ ఉమ్మడి జిల్లా పూర్వ కార్యదర్శి బి.నారాయణ, జిల్లా సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, యండి.కుర్బాన్ అలీ, జిల్లా కార్యదర్శులు కె.శంకర్, పి.మహేష్ బాబు, ఎస్‌డబ్ల్యుఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ యండి.రబ్బానిపాష, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వేణుమాధవ్ గౌడు, సి.కురుమయ్య, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హకింకారి శంకర్, బి.రాజేష్, జిల్లా కమిటి సభ్యులు కుమారస్వామి,



మహిళా నాయకురాలు యం.వరలక్ష్మి, కె.రమణి, జేవీవీ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు యస్.శ్రీరామ్, యం.మధు యం.రమేష్, మండల, పట్టణ ఉపాధ్యక్షులు యం.చంద్రశేఖర్, ఎ.శ్రీనివాసులు, పట్టణ ఎస్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్ కె.బాలాజి, నాయకులు నారాయణ, ప్రవీణ్ కుమార్, తిమ్మారెడ్డి, సీనయ్య, బంగారయ్య, శ్రీభరత్, యం.దశరథం పాల్గొన్నారు.

'ఈదమ్మ విగ్రహ ప్రతిష్ఠను వైభవంగా చేద్దాం'

నవతెలంగాణ-కొల్లాపూర్

అందరం కలిసి ఈదమ్మ విగ్రహ ప్రతిష్ఠను వైభవంగా చేస్తామని పురపాలక సంఘం కౌన్సిలర్లు శుక్రవారం బీఆర్ఎస్ కార్యాలయంలో కౌన్సిలర్లు పసుపుల కృష్ణ, కోడెల సత్యం, కృష్ణ మూర్తులు అన్నారు. ఆదర్శ రైతు సేవా సంఘం విన్నపం మేరకు తన సొంత డబ్బులతో ఈదమ్మ తల్లి దేవాలయ పున:నిర్మాణం పూర్తిచేసిన మాజీ ఎమ్మెల్యే బీరం



హర్షవర్ధన్ రెడ్డికి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా రాతి శిలతో ఈదమ్మ తల్లి గర్భాలయ నిర్మాణం చేసి భక్తులకు అంకితం చేయుట కొరకు నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి నెలలో జరిగే ఈదమ్మ తల్లి జాతర ఉత్సవాలను ఆనవాతిగా గ్రామపంచాయతీ, నగర పంచాయతీ, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందే. విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే జనవరి 29, 30, 31 తేదీలలో విగ్రహ ప్రతిష్ఠ చేసి రైతు సంఘానికి భక్తులకు అంకితం చేయనున్నారు. దైవ కార్యక్రమంలో కులమతాలకు, పార్టీలకతీతంగా ఎలాంటి భేషజాలు లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో జనవరి 14, 15, 16 తేదీలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్స్ వి.రాజేష్, పి.దిలీప్, ఎస్.శివ, పి.మహేష్ తెలిపారు. 30 సంవత్సరాలు లోపు గల కబడ్డీ ఆడే యువకులు టీమ్‌ను నమోదు చేసుకునేందుకు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించేందుకు ఈ నెల 14 వరకు అవకాశం ఉన్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20వేలు, కప్, రెండవ బహుమతి రూ.15వేలు, కప్, మూడో బహుమతి రూ.10వేలు, కప్ అందించనున్నట్లు వారు తెలిపారు.

కోలాట బృందానికి మొదటి బహుమతి



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన కోలాట బృందం మాస్టర్ పంబలి రామస్వామి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి గెలుపొందిన కోలాట బృందానికి శుక్రవారం కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా స్వీకరించారు. కోలాట బృందాని కలెక్టర్ శాలువాతో సన్మానించారు. బహుమతి సాధించిన బృందం రాష్ట్రస్థాయి నుంచి న్యూ ఢిల్లీకి బయలుదేరారు. శనివారం అన్ని రాష్ట్రాల జట్లతో తలపడనున్నా జట్లతో విజయం సాధించి రావాలని మండలానికి, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గ్రామస్తులు కోలాట జట్టు విజయంతో తిరిగి రావాలని కోరారు.

పాఠశాలలో మాడల్ ఎన్నికలు



నవతెలంగాణ-తిమ్మాజీపేట

మండలంలోని మరికల్ గ్రామంలో ఉన్న యూపీఎస్ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు విద్యార్థులతో మాదిరి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా కార్తీక్ 8వ తరగతి, ఏపీవోగా మీనాక్షిని 8వ తరగతి ఏపీఓలుగా అలేఖ్య, గణేష్, వివిధ పార్టీల ఏజెంట్లుగా కావ్య, నవనీత, పూజిత, అలేఖ్య వ్యవహరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, ఉపాధ్యాయ బృందం ఏపీసీ చైర్మన్ సరస్వతి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

స్పృహ తప్పి వ్యక్తి మృతి



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన మన ముని వెంకటస్వామి తండ్రి ఎర్రయ్య(53) అను వ్యక్తి శుక్రవారం మధ్యాహ్నం స్పృహ తప్పి మృతి చెందినట్లు ఎస్సై గోకారి తెలిపారు. శుక్రవారం ఉదయం గుట్టకు వెళ్లి కట్టమూరు తీసుకొచ్చి 3 గంటల సమయంలో బస్టాండ్ దగ్గర కట్టెల మోపుతో వస్తుండగా అకస్మాత్తుగా స్పృహ తప్పి కింద పడి చనిపోయినట్లు ఆయన తెలిపారు. కుమారుడు జానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అజాలాపూర్ రోడ్డు మరమ్మతు పనులు

వెల్దండ : మండల పరిధిలోని అజాలాపూర్ గ్రామ రోడ్డు మరమ్మతు పనులను గ్రామానికి చెందిన దాతలు గునుగంటి పెద్ద గౌడ్, గునుగంటి జంగయ్య గౌడ్, కొప్పుల యాదయ్య గౌడ్, కోరుపురి కుమార్‌ల సహకారంతో శుక్రవారం పూర్తి చేశారు. బైరాపూర్-వెల్దండ గ్రామాల మధ్యలో గత సంవత్సరం వర్షాల కారణంగా గుంతల మయంగా మారిన రహదారి మరమ్మత్తు పనులను జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో దాదాపు 100 ట్రాక్టర్ల మట్టిని పోసి రోడ్డు చదును చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించారు. సొంత డబ్బులు సమకూర్చుకొని రోడ్డు మరమ్మత్తు పనులు చేసిన గ్రామ నాయకులను గ్రామస్తులు అభినందించారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న వీరికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



శాంతి భద్రతల పరిరక్షణలో..
డయల్ 100 సేవలు కీలకం : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణమే సహాయ సహకారాలు అందించే సదుద్దేశంతో ప్రారంభించిన డయల్ 100 సేవల నిర్వహణపై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బ్లూ కోర్ట్స్, పెట్రో కార్ సిబ్బందికి, కంట్రోల్ రూమ్ పోలీసులకు దూర దృశ్య మాధ్యమం ద్వారా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారు చేయవలసిన విధులు, పాటించవలసిన నియమాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిరోజు ఎలాంటి సమస్యలపై డయల్ 100 కాల్స్ వస్తున్నాయి.. వచ్చినప్పుడు ఏం చర్యలు తీసుకుంటున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో , సమస్యల్లో ఉన్న ప్రజల నుంచి వచ్చే డయల్ 100 కాల్స్ పట్ల వేగవంతంగా స్పందించి అతి త్వరగా సంఘటన స్థలానికి చేరుకుని బాధితుల సమస్యలకు పరిష్కారం అందించే దిశగా డయల్ 100 కు పోలీసులు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. డయల్ 100 కు ఫోన్ వచ్చినప్పుడు హైదరాబాద్ కంట్రోల్ రూమ్ నుంచి నేరుగా డయల్ 100 డ్యూటీలో ఉన్న పిసికి, ఎస్ హెచ్ ఓ కు, కంట్రోల్ రూమ్‌కు సమాచారం వస్తుందని, వెంటనే గుర్తించి సంఘటన స్థలానికి డయల్ 100 పోలీసులు చేరుకునే విధంగా అందరూ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా డయల్ 100 కాల్ వచ్చినప్పటి నుంచి త్వరగా సంఘటన స్థలాలకు చేరుకునేంత వరకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న తర్వాత బాధితులకు న్యాయం చేకూరే విధంగా విచారణ చేపట్టాలని, సమస్య పెద్దదైతే ఉన్నతాధికారులకు సమాచారం అందించి స్టేషన్ సిబ్బందిని వినియోగించుకొని సమస్యను పరిష్కరించాలని సూచించారు. జిల్లా పోలీసులు అతి తక్కువ సమయంలో సంఘటనా స్థలాలకు చేరుకోవాలని సూచించారు. డయల్ 100 వినియోగించే టాబ్ లను జాగ్రత్తగా వినియోగించి 24 గంటలు నెట్వర్క్ లో అందుబాటులో ఉండే విధంగా చూసుకుంటూ, అనవసరమైన ఇతర ఏ అప్లికేషన్లను వినియోగించకుండా ఉండాలన్నారు. సిబ్బంది స్వీయ ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ డయల్ 100 విధులను నిర్వర్తించడం ద్వారా రాష్ట్ర పోలీసుల కీర్తి జిల్లా పోలీసుల కీర్తి పెరిగేలా చేస్తుందని పేర్కొన్నారు. రాత్రి సమయాలలో ముఖ్యంగా పట్టణాల ప్రాంతాలలో గస్తీ లు నిర్వహిస్తూ ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ మొబైల్ ద్వారా, టాబ్లెట్ ద్వారా, లేదా సెట్ ద్వారా కమ్యూనికేషన్ సమాచారాన్ని సంబంధిత సిబ్బందికి చేరవేసి ప్రజల వద్దకు చేరుకునే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు, రిపేర్లు ఉంటే వాటికి సంబంధించిన రిక్వెషన్ లెటర్ పంపించి త్వరగా ఎంటీఓ ద్వారా చేయించుకోవాలని సూచించారు. వాహనాలకు సంబంధించి ప్రతినెల కండిషన్, రిపేర్లు మొదలగువి తనిఖీ చేయాలని ఎంటీఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ టీమ్, జిల్లాలోని బ్లూ కోట్స్, పెట్రో కార్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటుదాం

- కాంగ్రెస్ జిల్లా నాయకుడు సూర్య మోహన్‌రెడ్డి

నవ తెలంగాణ - మరికల్

మరికల్ పట్టణ కేంద్రంలో ఆత్మకూర్ రోడ్లు ఉన్నటువంటి సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్లో మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సూర్య మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాబోవు స్థానిక సంస్థ ఎన్నికలలో మండలంలోని అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ విజయం కేతనం ఎగిరే విధంగా కార్యకర్తలు పని చేయాలని నిత నిర్దేశాలు చేశారు. ప్రతి కార్యకర్త ప్రతి వార్డుల్లో సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీ. వీరన్న, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, ఆనంద్ కుమార్, జె మల్లయ్య జి గోవర్ధన్, రామన్ గౌడ్, కేడిఆర్, పెంట మీద సత్తయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య, ట్రైసన్ రఘు, ఎల్ రాములు, మాజీ ఎంపిటిసి సీమ గోపాల్, మరికల్ గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు, ఘోర కాజా, కాంగ్రెస్ పార్టీ, సీనియర్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చివరి దశలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే..



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామ పంచాయతీలలో గత కొన్నిరోజులుగా ఇంటింటి సర్వే కొనసాగుతుంది . ప్రస్తుతం ఇంద్రమ్మ ఇళ్ల ఇంటింటి సర్వే చివరి దశలో కొనసాగుతుంది. పూరి గుడిసెలలో ఉంటున్న మరోపక్క ఇల్లు నిర్మించుకోవాలన్నా ఆలోచన ఉన్న ఆర్థిక స్తోమత లేక అద్దె ఇంట్లో నివసిస్తున్న వారి ఇంద్రమ్మ ఇండ్లు అర్హులైన వారికి వస్తాయని చెప్పడంతో వారి ఆశలలో ఉన్నారు. మక్తల్ నియోజవర్గానికి 3500 ఇల్లు మంజూరు కావడంతో ప్రతి గ్రామానికి దాదాపు 10 నుంచి 20 మాత్రమే ఇంద్రమ్మ ఇల్లు వచ్చే అవకాశం లేకపోలేదని మండలంలో చర్చ కొనసాగుతుంది. మండలంలో ఇప్పటివరకు సర్వే శాతం.95 పూర్తయింది. ప్రజాపాలనలో దరఖాస్తుల్లో కొంతమంది పేర్లు గల్లంతు అవడంతో నిరు పేదలు అందోళన చెందుతున్నారు. మండలంలో మొత్తం దరఖాస్తులు.14072 వచ్చినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ ఇళ్ల సర్వే మండలంలో 95 శాతం. పూర్తయిందని మిగతా 5. శాతం త్వరలో పూర్తవుతుందని ఎంపీడీవో ధనంజయ గౌడ్ తెలిపారు.

పారదర్శకంగా సర్వే నిర్వహిస్తున్నాం..

ఇంద్రమ్మ సర్వేలో ప్రభుత్వం ద్వారా పాటించాల్సిన నియమాల ప్రకారం సర్వే కొనసాగిస్తున్నాం. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి జీవన విధానం ఆర్థిక స్థితిగతులను తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నాం . ఎలాంటి అక్రమాలకు తావులేకుండా సర్వే నిర్వహిస్తున్నాం. అర్హులందరీ వివరాలను సర్వేలో నమోదు చేస్తున్నాం. ఊట్కూర్ లో 2838 దరఖాస్తులను సర్వే చేయాల్సిన ఉండగా వీటికి గాను శుక్రవారం వరకు 90 శాతం వరకు పూర్తయిందని మిగిలిన 350 దరఖాస్తు ఉన్నాయని అవి కూడా త్వరలో సర్వే పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

- శ్రీనివాసులు , పంచాయత్ కార్యదర్శి, ఊట్కూర్.

పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్ల పంపిణీ



నవతెలంగాణ - ధన్వాడ

నారాయణపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వెట్టర్లను ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం నారాయణపేటలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లవారుజామున చలిలో విధులను నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులు చలికి ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి స్వెట్టర్లను అందజేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు చలిలో విధులను నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నట్లు కార్మికులు ఫౌండేషన్ సభ్యుల దృష్టికి తీసుకు రావడం జరిగిందని, కార్మికులకు స్వెట్టర్లను అందజేయాలని సభ్యుల సూచన మేరకు దాదాపు వంద మంది పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్లను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, వెంకటప్ప, నర్సింహులు, సంతోష్, రుద్రారెడ్డి, అధిక సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం.. మధ్యాహ్న భోజనం అందించాలి : జెడ్పీ సీఈవో



నవతెలంగాణ - మరికల్

మండలంలోని కన్మనూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, మధ్యాహ్న భోజనం ఏ విధంగా చేస్తు న్నారని వారికి ఎలాంటి భోజనాలు అందిస్తున్నారని దానిపై జెడ్పీ సీఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థు లకు కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని హెడ్మాస్టర్, వంట నిర్వాహకులకు సూచించారు. వంటగది ఫ్లోరింగ్ పోయింది దానికి ఎస్టిమేట్ తీసుకున్నానని తెలిపారు. వంటగది శుభ్రత పాటించాలని, విద్యార్థుల మధ్యాహ్న భోజనం డైనింగ్ హాల్లో భోజన సదుపాయం చేయించాలని, చెట్ల కింద వరండా ,కింద భోజనం చేయించకూడదని హెచ్‌ఎం కు సూచించారు. బియ్యం నిల్వ ఉన్న గదిలేకి వెళ్లి, ఆహార పదార్థాల సామాగ్రి , స్టాకు రిజిస్టర్, తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులను భోజన నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ కు వంటగది శుభ్రంగా ఉంచాలని అన్నారు. జెడ్పీ సీఈవో వెంట ఎంపీఓ పావని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలి : సీఐటీయూ



నవ తెలంగాణ - నారాయణపేట

ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రు.18 వేలను ఈ అసెంబ్లీ సమావేశంలోనే నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాల మణి డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి నివాసం సీవీఆర్ భవన్ కు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న ఆశా కార్యకర్తల పనికి తగ్గ పారితోషికం అంటూ అతి తక్కువ వేతనం ఇస్తూ ఆశలను వెట్టి చాకిరీకి గురి చేస్తున్నారని విమర్శించారు. పీఎఫ్ ఈఎస్ఐ, ప్రమాద భీమా వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన ఆశాకార్యకర్తలకు పేమెంట్ పోస్టులు కల్పించాలని ఏఎన్ఎం లకు ప్రమోషన్లు కల్పించాలని, ఏఎన్ఎం లకు పోటి పరీక్షల్లో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 15 రోజుల సమ్మె హామీలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు.. ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు, మరణించిన ఆశాకార్యకర్తల అంత్యక్రియల ఖర్చులకు రూ.50 వేలకు సంబంధించిన జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడే విషయంలో 24 గంటలపాటు పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు సంవత్సరంలో 20 రోజుల వేతనంతో కూడుకున్న క్యాజువల్ సెలవులు అమలు చేయాలన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలని లేని పక్షంలో డిమాండ్లు పరిష్కారం అయ్యేదాకా దశలవారీగా పోరాడతామని హెచ్చరించారు. జనవరి 21న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల దగ్గరికి 10 కిలోమీటర్ల దూరం నుంచి పాదయాత్ర చేస్తామని పేర్కొన్నారు. ఈ ధర్నాకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మద్దత్తు తెలిపి ప్రసంగించారు. ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేందుకు ముందుకు రావాలని కోరారు.



సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జోషి మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలన్నారు. అనంతరం పేట నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రతినిధి ఏఎంసీ చైర్మన్ ఆర్. శివారెడ్డి కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఏఎంసీ చైర్మన్ ఆర్ శివారెడ్డి స్పందిస్తూ సమస్యలన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళతామని, వేతనం పెంచే విధంగా సీఎం దృష్టికి తీసుక పోవాలని ఎమ్మెల్యేను కోరతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నేతలు అనురాధ, ఉమాదేవి, రాధిక, భాగ్యమ్మ రేణుక, జ్యోతి, మౌనిక, శశికళ, అనురాధ, నాగమణి, రాధిక, 100 ఆశలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం శాసన సభ్యుల ఇళ్ల ముందు నిరసన తెలిపి వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఇంటి ముందు నిరసన తెలిపి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్ వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆశాలకు ఫిక్స్ వేతనం నెలకు రూ. 18000లు ఇచ్చేందుకు, స్థానిక శాసనసభ్యులైనా డాక్టర్ వాకిటి శ్రీహరి ఒత్తిడీ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీ.ఆంజనేయులు , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, సి ఆర్ గోవిందరాజ్ , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్ఎస్ రమేష్ , సీఐటీయూ ఆత్మకూరు నాయకులు, గౌరమ్మ యూనియన్ జిల్లా కార్యదర్శి, మహేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తాలూకా లోని అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు, యశోద కర్ని పి హెచ్ సి అధ్యక్షులు, ఇందిరా అమ్మిన బేగం, శివమ్మ బాలమణి ఉట్కూర్ పీ హెచ్ సి పద్మ, అంజమ్మ నర్వ శాంతమ్మ అంజమ్మ మాగనూరు అనురాధ, శాంతమ్మ అమరచింత సుజాత, లక్ష్మీ, అనురాధ, వెంకటమ్మ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు

- షీ టీమ్ పోలీసులు



నవ తెలంగాణ - ఊట్కూర్

అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని షీ టీం పోలీస్ బాలరాజు అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. శుక్రవారం మండల పరిధిలోని పులిమామిడి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ పాఠశాల కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పాఠశాల, కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. అ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యా లను నెరవేర్చుకోక చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుందన్నారు.అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపు ణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎద గాలని ఆకాంక్షించారు.విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉం డ డం జరుగుతుందన్నారు. ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ప్రతి ఒక్కరూ లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు చెన్నయ్య, భరోసా సెంటర్ టీం దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - నారాయణపేట

రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శుక్రవారం నారాయణపేట మండలంలోని జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూరల్ ఏఎస్ఐ బాలయ్య మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా నడపాలని, హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని, హెల్మెట్ లేనిచో జరిమానా విధించ బడునని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సెల్ ఫోన్ మాట్లాడుతూ నడిపించినచో ప్రమాదాలు సంభవిస్తాయని, కాబట్టి వాహనాలు నడిపే సమయంలో సెల్ ఫోన్ లో మాట్లాడాలని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్‌ను తప్పకుండా ధరించాలని, రోడ్డుపై నడిచేటప్పుడు చాలా జాగ్రత్తగా వాహనాలను చూస్తూ రోడ్డును దాటాలని, సీటు బెల్టు ధరించాలన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారు మాత్రమే వాహనాలు నడపాలని 18 సంవత్సరాల లోపు ఉన్నవారు వాహనాలు నడప రాదని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులురాలు భారతి మాట్లాడుతూ రోడ్డు నియమాలను రోడ్డుకు సంబం ధించిన సూచనలను పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీ వెంకటేష్, ప్రదీప్ కామారెడ్డి డబ్ల్యూ పీసీ స్వాతి, రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం హెచ్. భాను ప్రకాష్, నరసింహా, నిర్మల, విజయ, మంగళ శశిరేఖ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి : ఎస్ఐ



నవ తెలంగాణ - మరికల్

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం మరికల్ ఎస్ఐ రాములు ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, మహిళల రక్షణ చట్టాలు, షీటీమ్ నిర్వహిస్తున్న విధులు, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలు, ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాలు, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సెల్ ఫోన్ వల్ల ఏర్పడే అనార్థాలపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మరికల్ ఎస్ఐ మాట్లాడుతూ మరికల పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. విద్యార్థులు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్, తదితర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలను సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దని, విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. మహిళలను వేధింపులకు గురి చేస్తే, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగు తుందన్నారు. నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు. అలాగే మీ ఇండ్లలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, తల్లిదండ్రులకు, విద్యార్థులు సూచిం చాలని ప్రతి ఒక్కరిచే రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరికల్ పోలీసులు శాఖ సిబ్బంది హెచ్‌ఎం నాగరత్నమ్మ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ తహసీల్దార్‌గా అనిల్‌కుమార్



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల నూతన తహసీల్దార్‌గా అనిల్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్‌కు మండల కార్యాలయ సిబ్బంది పూల మాల, శాలువాతో సన్మానించారు. కొత్తపల్లి మండలం తహసీల్దార్‌గా పనిచేసి, మరికల్ మండలానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ మహమ్మద్ జమీల్ కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన నూతన తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని సమస్యలు పరిష్కరించడానికి అఖిలపక్ష నాయకులు, యువకులు, కార్యాల సిబ్బంది, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి సామరస్యంగా పరిష్కరించుకుందామని అన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం



నవతెలంగాణ - క్రిష్ణా

మండల కేంద్రంలోని జ్ఞాన సంగమ ప్రైవేటు హై స్కూల్‌లో రైతు దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధి కారులు పాల్గొని ప్రసంగించారు.రైతుల పడుతున్న కష్టాన్ని కళ్లకు కట్టినట్లుగా విద్యార్థులు ముత్యాల ద్వారా వివిధ ప్రదర్శనాలు ఉపన్యాసాల ద్వారా వివరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పార్టీ కొంతమంది ఆదర్శ రైతులను సన్మానించారు, ఈ సందర్భంగా మండల అధికారులు, నాయకులు మాట్లాడుతూ ఎండ, వానలను సైతం లెక్క చేయ కుండా తమ రక్తాన్ని చెమటగా మార్చి అందరి ఆకలి తీర్చడం కోసం నిస్వార్థంగా పనిచేస్తూ, దేశానికి వెన్నెముక్క అయిన రైతులకు సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. విద్యార్థినీ, విద్యార్థులకు రైతుల పట్ల గౌరవం పెరగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమలు నిర్వహించడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో సుదర్శన్ గౌడ్, ఎంఈఓ నిజా ముద్దీన్, ఎస్సై నవీన్, ఎంపీవో విజయలక్ష్మి, నాయకులు అంజనమ్మ పాటిల్, ఈశ్వర్ గౌడ్, నల్లె నర్సప్ప, నీలికంఠ్రావ్, మహదేవ్, మారెప్ప, వాకిటి భీమ శంకర్, మ్యకల్ భీమ్, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో పీఎస్‌బీ

నవ తెలంగాణ - ఊట్కూర్

ఊట్కూర్ మండలం వ్యవసాయ కార్యాలయంలో 50శాతం సబ్సిడీ పై పీ ఎస్ బీ (ఫాస్ఫరస్ సొల్యూబిలియసింగ్ బాక్టీరియా) అందుబాటులో ఉందని కేజీ, ప్యాకెట్ ధర రూ.20లు ఉంటుందని, వీటిని అవసరమున్న రైతులు వినిగించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో దాదాపు 77 క్వింటాల్ అందుబాటులో ఉన్నదని పీ ఎస్ బీ భూమిలో అందుబాటులో లేకుండా ఉన్న ఫాస్ఫరస్‌ను అందుబాటులో తెస్తుందని పేర్కొన్నారు. దీని ద్వారా డీ ఏ పీ వినియోగం తగ్గించుకోవచ్చని రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైన రైతులు భూమి పాస్‌బుక్ , ఆధార్ కార్డు తీసుకురావాలని కోరారు.

వరి బోనస్ రూ.500లను..
రైతుల ఖాతాలలో జమచేయాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్



నవ తెలంగాణ - నారాయణ పేట

రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల వరి పండించిన రైతులకు కొనుగోలు చేసిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బోనస్ క్వింటాలుకు రూ.500 లు వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ శుక్రవారం ఒక ప్రకటలో కోరారు. సన్న రకాల వడ్లు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లో జమ చేస్తా మని చెప్పిన సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి రైతులు వడ్లు అమ్ముకుని నెలలు గడుస్తున్నా రైతుల ఖాతాలలో డబ్బులు జమ కావడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా బోనస్ డబ్బులు రైతుల ఖాతా లలో వెంటనే జమ చేయాలని కోరారు. రైతు రుణ మాఫీ సాంకేతిక కారణాల వల్ల చాల మంది రైతులకు ఇప్పటి వరకు రుణ మాఫీ కాలేదని అన్నారు. వెంటనే ప్రత్యేక సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సంక్రాంతి పండుగ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎం.ఎ.ఎల్.డీ కాలేజీ గ్రౌండ్‌లో శుక్రవారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మోడల్ అధికారి హృదయ రాజు మాట్లాడుతూ అందంగా ముగ్గులు వేయడంలో మహిళ లకు వున్న ఏకాగ్రత సృజనత్మకత ఇతరులకు మార్గదర్శకంగా నిలుస్తోందని, గెలుపొందిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయ రాజు , గట్టు మాజీ జెడ్పీటీసీ బాస్ శ్యామల , ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.నర్మద చేతుల మీదుగా మొదటి, రెండవ,మూడవ, నాలుగవ, ఐదవ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు రాణి, సుజాత,మంజుల, కాలేజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మొదటి బహుమతి సరస్వతి , రెండో బహుమతి ఆర్. చందన శ్రీ, వైష్ణవి ఇద్దరికి , మూడో బహుమతి నందిని, శ్రీవాణి ఇద్దరికి అలాగే పాల్గొన్న పోటీదారులందరికీ బహుముతులను అందజేశారు.

లక్ష్మీవెంకటేశ్వర స్వామివారికి..
ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర్ స్వామి దేవాలయాలలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఎమ్మెల్యే దంపతులను శాలువా కప్పి ,అక్షిం తలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు ముక్కోటి దేవతలతో కలిసి స్వామి భూలోకానికి వచ్చే శుభ సందర్భం వైకుంఠ ఏకాదశి. పరమ పవిత్రమైన ఈ రోజున ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించుకుంటే జన్మజన్మల పాపాలు తొలగిపోయి పుణ్య లో కాలు ప్రాప్తిస్తాయని ప్రతీతి. శుక్రవారం ముక్కోటి ఏకాదశి రోజు విష్ణుదర్శనం తర్వాత పూజ చేసి ఉపవాసం ఉంటే అఖండ ఐశ్వర్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు.ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో, రైతులకు అన్ని రంగాల ప్రజలు అభివృద్ధి చెందేవిధంగా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జెడ్పీటీసీ లు పద్మ వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు ఉరుకుందు, శేఖర్ రెడ్డి, రాజేష్, చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి అమరేష్, సంతోష్, గోవిందు, మండలం యూత్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నాయకుడి జన్మదినం



నవతెలంగాణ - మల్దకల్

వైకుంఠ ఏకాదశి, బాసు హనుమంతు నాయుడు జన్మదినం సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు శ్యామల, హనుమంతు నాయుడు, గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మల్దకల్ మండల పరిదిలో వెలిసిన స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బాసు శ్యామల, హనుమంతు నాయుడుని శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర క్యాలెండర్‌ను అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదిన సందర్భంగా ఉత్తర ద్వార స్వామీ వారిని దర్శనం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సూర్యుడు ధనుర్మాసంలో ఉత్తరాయణంలోకి అడుగు పెట్టడానికి ముందు వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అని , ముక్కోటి ఏకాదశి అని , మోక్షద ఏకాదశి అని పిలుస్తారని పేర్కొన్నారు. ఈ వైకుంఠ ఏకాదశి విశిష్టతపై విష్ణు పురాణంలో ఉందన్నారు.స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ



నవ తెలంగాణ - ధరూరు

ధరూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయుడు, వెస్లీ అబ్రహం , రవీందర్ నాయుడు , నరేష్ నాయుడు , వెంకటన్న , బాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం బాసు హనుమంతు నాయుడు జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగడి బస్వారాజు, నూర్ పాషా, కిష్టప్ప, ఎస్.రాము నాయుడు, బాసు గోపాల్, రోల్లి కృష్ణ, రాజు నాయుడు, బాసు నాయుడు, రవి, జమ్మన్న, మీదింటి కృష్ణ, రంగస్వామి, పాండు, తిమ్మప్ప, తిమ్మారెడ్డి, రాజు, బొజ్జయ్య పవన్, నల్లగట్టు రాముడు, మల్లి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



క్యూఆర్ కోడ్ స్కాన్లను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



పోలీస్ సేవల పై ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ఏర్పాటు చేసినా క్యూఆర్ కోడ్ స్కాన్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ టీ. శ్రీనివాసరావు ప్రజలకు సూచించారు. ప్రజలు తమకు అందుతున్న పోలీస్ సేవలగురించి తమ అభిప్రాయం తెలియజేసేందుకు క్యూఆర్ కోడ్ స్టికర్స్ లను జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ లలో, సర్కిల్ కార్యాలయాలలో, డి.ఎస్పీ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయంలలో అతికించడం జరిగిందనీ, ప్రతి పోలీస్ స్టేషన్ లలో 5 స్టిక్కర్స్ చొప్పున ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ప్రజలు వారికి అందుతున్న పోలీస్ సేవలపై ఐదు అంశాలు (ఫిర్యాదులు/ పిటిషన్ , ఎఫ్ఐఆర్ , ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు , పాస్ పోర్ట్ ధ్రువీకరణ, ఇతర అంశములు) అంశాలలో తమ అభిప్రాయాన్ని స్వచ్ఛందంగా క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయాలని పేర్కొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ..
ఎమ్మెల్యేకు వినతి



నవ తెలంగాణ- అలంపూర్

ఆశా కార్యకర్తల సమావేశంలో ఫిబ్రవరిలో నిర్వహించనున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని శుక్రవారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్న ఆశా కార్యకర్తలు ఎమ్మెల్యే విజయుడుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధ సంఘం) జిల్లా కార్యదర్శి సునీత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని, ఏఎస్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశా కార్యకర్తలకు ఏఎస్ఎం ప్రమోషన్‌ను కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ వర్తింపజేయాలని కోరారు. ఆశా కార్య కర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే విజయుడు కు అందజేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

హామీల అమలు చేతగాకనే..
కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలు

- బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువపల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాకనే ముఖ్యమంత్రి కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ మల్లయ్య విమర్శించారు. ఐజ మున్సిపాలిటీలో పల్లయ్య మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల అమలు చేతగాకనే కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కేటీఆర్‌ను అరెస్టు చేయాలని సీఎం కుట్ర చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని నిలదీస్తున్న అందుకే ఈ వేధింపులు అన్నారు. ఏడాది పాటు శ్రమించి పసలేని కేసు పెట్టారని, కేటీఆర్ లాయర్ తో పాటు హాజరు కావడానికి హైకోర్టు అనుమతి కాంగ్రెస్‌కు చెంపపెట్టు లాంటిదని అని అన్నారు. ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతున్నందుకే కేటీఆర్‌పై కుట్రపూరితమైన కేసు పెట్టినట్లు పేర్కొన్నారు. అది ప్రజా న్యాయస్థానంలో ఎన్నటికీ నిలవదని, ఎన్నటికైనా ప్రజా ఆగ్రహంకు తప్పదని హెచ్చరించారు. విద్యుత్ ఛార్జిలు పెంచవద్దని కొట్లాడిన కొట్లాడింది బీఆర్ఎస్ అన్నారు. కేటీఆర్‌ని జైల్లో పెట్టడం ద్వారా తమ పార్టీ క్యాడర్ను నాయ కత్వాన్ని దారి మళ్లింపు దృష్టి మళ్లింపు చేస్తానని అనుకుంటున్నవేమో అది మీ వల్ల కాదు.. ఇంకో 100 కేసులు పెట్టుకో 1000 పెట్టుకో తమకు న్యాయస్థానాల మీద న్యాయ వ్యవస్థ మీద సంపూర్ణమైన విశ్వాసం ఉన్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నిజాయితీగల నాయకుడు కేటీఆర్‌ని ఏ ప్రశ్న అడిగిన సమాధానం నిజాయితీగా ఎదుర్కొంటారని అన్నారు. అరు గ్యారంటీలకు అడ్డ నామాలు..420 హామీలకు పంగనామాలు పెట్టిన నీచపు చరిత్ర కాంగ్రెస్ సర్కార్‌ది అని విమర్శించారు.

ఉద్యోగాల భర్తీకి..
దరఖాస్తుల గడువు పొడిగింపు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ మైనారిటీ సంక్షేమ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్ - I,II,III,IV, ఆర్ ఆర్ బి, ఎస్ ఎస్ సి మరియు బ్యాంకింగ్ ఇతర ఉద్యోగాల భర్తీకై దరఖాస్తు తేదీని ఈ నెల 15 వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు జిల్లా మైనా రిటీ సంక్షేమ అధికారి ఎం.పీ. రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మైనారిటీ, నిరుద్యోగ యువత పరీక్ష నిమిత్తం నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుకు సంబంధిత ధ్రువ పత్రాలను జత చేసి ఈ నెల 15 వ తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెం.8 ఐడీ ఓ సీ కాంప్లెక్స్‌లో సమర్పించాలని కోరారు.

హెచ్ఎంపీవీ వైరస్‌తో ఆందోళనకు గురికావద్దు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప

నవ తెలంగాణ - జోగులాబ గద్వాల



హెచ్ఎంపీవీ వైరస్ తో జిల్లా ప్రజలు భయానికి గురి కావద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప జిల్లా ప్రజలకీ తెలియజేశారు. హెచ్ఎంపీవీ వైరస్ అనేది 2001 నుంచి ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడిన శ్వాసకోస వైరస్ అని అన్నారు. ఈ వైరస్ చైనాలో వ్యాప్తి చెంద డంతో ఇటీవల అందరి దృష్టిని ఆకర్షించిందని, హెచ్ఎంటీవీ అనేది అనేక శ్వాస కోసం వైరస్ లలో ఒకటని, అన్ని వయసులో ప్రజలలో ముఖ్యంగా శీతా కాలం వసంత రుతువు ప్రారంభంలో ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని పేర్కొ న్నారు. వైరస్ సంక్రమణ సాధారణంగా స్వీయ పరిమితి స్థితి, చాలా సందర్భా లలో వాటంతట అదే కోలుకుంటుంది... హెచ్ఎంపీవీ కొత్త వైరస్ మహమ్మారి ముప్పు కాదు అని ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని తెలిపారు...

పాటించాల్సిన నియమాలు..

నోరు, ముక్కును రుమాల్తో కప్పుకోవాలి.. లేదా మాస్కను ధరించాలి. బయటికి వెళ్లి వచ్చినప్పుడు చేతులను సబ్బు లేదా శానిటైజర్లతో శుభ్రపరచుకోవాలి.రద్దీగా ఉండే ప్రదేశాలను సాధ్యమైనంతవరకు నివారించుకోవాలి. పలు వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులకు దూరంగా ఉండాలి. దగ్గు, జ్వరం, తుమ్ములు ఉంటే బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలి. ప్రతిరోజు పుష్కలంగా నీరు తాగాలి, పౌష్టికాహారం తీసుకోవాలి. ఉంటే ఇంట్లోనే ఉండాలి.ఇతరులతో సంబంధాన్ని పరిమితం చేయాలి. తగినంత నిద్రపోవాలి..

చేయకూడనివి..

వేరేవాళ్లతో చేతులు కలపకూడదు, టిష్యూ పేపర్ , రుమాలు సాధ్యమైనంత వరకు వాడరాదు.అనారోగ్య వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు కళ్లు, ముక్కు నోటిని తరచుగా తాకకూడదు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయడం మంచిది కాదు. డాక్టర్‌కు తెలియకుండా స్వయంగా మందులు తీసుకోరాదు. హెచ్ఎంపీవీ వైరస్ నుంచి ప్రజలకు ఎలాంటి భయం, ఆందోళనకు గురి కావద్దని. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు వ్యాధులపై పర్యవేక్షణ చేస్తూ ప్రజలకు అందరికీ జాగ్రత్తలు తెలియజేస్తున్నారని పేర్కొ న్నారు. చికిత్సలు అందివ్వడానికి స్టాఫ్ సిద్ధంగా ఉందని తెలిపారు. తప్పనిసరిగా.. ఐఎల్ఐ, ఎస్ఏఆర్ఐ కేసులు వచ్చినచో ఐసోలేషన్ వార్డు, తగినంత బెడ్లను, ఆక్సిజన్ కొరత లేకుండా,అన్నీ కూడా సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్‌కి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

తిమ్మప్ప స్వామికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - మల్దకల్

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కలియుగ ప్రత్యక్ష దైవం స్వయంభు లక్ష్మీవెంకటేశ్వరస్వామిని (మల్దకల్ తిమ్మప్ప) జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చు కు న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రజలకు శుభాకా ంక్షలు తెలిపారు. స్వామి వారి అనుగ్రహంతో ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలివేలమ్మ , అమరవాయి కృష్ణారెడ్డి, రామచంద్ర రెడ్డి, గోను పాడు శ్రీనివాస్‌గౌడ్, భగవంతు, కౌన్సిలర్ కబీర్ దాస్ , అనిత నర్సింహులు, సిక్కిల మల్దకల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, ఎల్కూర్ నర్సింహులు, ధోని ఆంజనేయులు, ఆరగిద్ద నర్సింహులు తదితరులు ఉన్నారు.

రాయపురంలో ఎడ్లబండ్ల గిరకపోటీలు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని రాయపురం గ్రామంలో గోకరసాబ్ ఉర్సు సందర్భంగా శుక్రవారం ఎడ్లబండ్ల గిరకపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ హాజరై పోటీలను ప్రారంభించారు . అనంతరం ఆయన మట్లాడుతూ గ్రామల్లో రైతులు స్నేహపూర్వకంగా రైతు సంబురాలు జరుపుకొని కలిసి మెలిసి ఉండాలని, ఇలాంటి పండుగలు జరుపుకోవాలని మన సంప్రదాయాలు సంస్కృతిని గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగస్వామి , గౌళ్ల జనార్ధన్ , గౌళ్ల మహదేవప్ప , కావలి సిద్ధు , గౌళ్ల వెంకటేష్ , మాజీ సర్పంచ్ సెడ్రిక్ తధితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపునకు శ్రీకారం

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తతొలగింపు, తదితర చర్యలకు శ్రీకారం చుట్టారు. . ఇటీవల నవ తెలంగాణ దిన పత్రికలో 'సమస్యల వలయంలో మాచర్ల ' అనే కథనంతో వార్త ప్రచురితమైన విషయం విధితమే. ఇందుకు ఎంపీడీవో , ఎంపీవోలు స్పందించి మాచర్ల గ్రామాన్ని సందర్శించి పంచాయతీ కార్యాల లో పంచాయతీ కార్యదర్శి తో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పంచాయతీ అధికారికి సూచిం చారు.అలాగే డ్రైనేజీ అక్కడక్కడ ఉన్న ముళ్ల పొద లను రోడ్లపై ఉన్న చిత్తుకాగితాలు, చెత్తా చెదారం వెంటనే తొలగించాలని పంచాయతీ కార్య దర్శికి సూచించారు. దీంతో గత రెండు రోజుల నుం చి గ్రా మంలో డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తచె దారంను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు.



వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ - ధరూర్



మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద బోయ శ్రీనివాసులు ఏర్పాటు చేసిన నూతన సంజీవరాయ మినరల్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తాలూకా ప్రధాన కార్యదర్శి ధరూర్ రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని బిజెపి క్యాంపులో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశినీ ఘనంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో తూర్పు ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా తిరుపతయ్య ఆచారి భక్తులకు వేదమంత్రాలతో అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనాన్ని విజయవంతం చేశారు.



శబరికి బయలుదేరిన అయ్యప్పలు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని పులిమామిడి గ్రామ అయ్యప్పస్వాములు శుక్రవారం శబరి యాత్రకు పూజారి రమేష్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాలలో బయలుదేరారు. బయలుదేరిన వారిలో స్వాములు వెంకటేష్ చారి , అభినవ్ గౌడ్, రమేష్‌గౌడ్, రంజిత్‌గౌడ్ ,మానన, శ్రీరాజుచారిలు ఉన్నారు.

మహిళా అదృశ్యం

నవతెలంగాణ - ధరూరు



జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలోని నరసం దొడ్డి గ్రామానికి చెందిన ఓ మహిళా బుధవారం 10గంటలకు ఇంటి నుంచి బయటకువెళ్లి ఇంతవరకు ఇంటికి రాలేదని తెలిపారు. ఈ విష యమై ధరూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి ఎవరికన్నా కనిపించి నట్లయితే ఈ 9110701014, 9966472477 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఉమ్మడి మహబూబ్‌నగర్
శనివారం | జనవరి 11, 2025 | www.navatelangana.com

టీయూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీయూటీఎఫ్-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి చంద్రుడు చేతుల మీదుగా శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శైలం, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాజశేఖర్, కొండల్ రెడ్డి, చంద్రశేఖర్ చారి, సుధాకర్ రెడ్డి, ఆండాలు, గౌరమ్మ, లతా, సుమలత, తేజ, పద్మ, సరిత తదితరులు ఉన్నారు.



గిరిజనుల భూములకు పట్టాలు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు

నవతెలంగాణ-ఆత్మకూరు

150 ఏండ్లుగా గిరిజనులు భూములు సాగు చేసుకుంటున్నవారికీ పట్టాలుఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం.గిరిజన సంఘం ఆధ్వర్యంలో 22 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర. వనపర్తి జిల్లా జిల్లా ఘనపురం మండలంలోని. కర్నే తాండ నుండి వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వరకు ఈ పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు మరియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులురాజు ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు.ఉపాధ్యక్షులు అజయ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్. తెలంగాణ వ్యవసాయ కార్మికరాష్ట్రసంఘం ఉపాధ్యక్షురాలు పద్మ మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు. ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి. లు మాట్లాడుతూ. ఘనపూర్ మండలంలోని మామిని మాడ శివారు లోని ఎనికి తాండ





మేడి బావి తాండ ముందరి తండా కర్నే తండా ఆముదం బండ తండా చిన్న పీరు తండా నిత్య తండా భీముని తండా గిరిజనులు తరాల నుండి వ్యవసాయ భూమి సాగు చేస్తున్న బట్ గిరిజనులకు పట్టాలు మాత్రం లేకపోవడం ప్రభుత్వ అధికారులకు సిగ్గుచేటని ఆర్. వెంకట్రాములు విమర్శించారు. రాజశేఖర్ బహదూర్ వనపర్తి సంస్థాన్ ఆఫీసులపేరుట 460 ఎకరాల భూమి ఉండడం సీలింగ్ చట్టానికి వ్యతిరేకం అని ఆయన రియాబట్టారు. ఉమ్మడి రాష్ట్రంలోని సీలింగ్ యాక్ట్ ప్రకారం ఒక కుటుంబానికి 53 ఎకరాల కంటే ఎక్కువ ఉండకూడదు అనే నిబంధన ఉన్నప్పటికీ. ఆయన పేరుపై 460 ఎకరాలు భూమి ఉండడం చట్టాలకు వ్యతిరేకమని ఆయన ఎద్దేవా చేశారు. 150 ఏళ్లుగా లంబాడ గిరిజనులు భూములు సాగు చేసుకుంటున్నాప్పటికీ నేటి వరకు పట్టాలు ఇవ్వకపోవడం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమేనని ఘాటుగా ఖండించారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలోను మరియు ప్రస్తుత కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి అయినప కూడా ఇందిరమ్మ రాజ్యంలోనూ కూడా గిరిజనుల లంబాడాల పట్ల సాగులకు పట్టాలి ఇవ్వడంలో నిర్లక్ష్యం తగదని హితావు పలికారు. సర్వేనెంబర్ 369 నుంచి 414 లోని 463 ఎకరాల భూమి లో 153 కుటుంబాలు ఉన్న భూములకు పట్టాలు ఇవ్వకుండ గిరిజన లంబాడాల పట్ల అమానుషంగ ప్రవర్తించిన సరికాదని తీరు గర్హనీయమని ఎద్దేవా చేశారు మాజీ ఎమ్మెల్యేప్రస్తుతప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి గారు మెగారెడ్డి గార్లు తక్షణమే స్పందించి సాగు చేసుకున్న గిరిజన లంబాడ భూములకు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 26వ తేదీ లోపు సాగు చేసుకుంటున్న గిరిజన కుటుంబాలను ఇంటికి పట్టాలు పంపిణీ చేసి రైతుబంధు వర్తించే విధంగా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారుల తీరు తీర్పులో మార్పు కనబడడం లేదని ఎద్దేవా చేశారు. ఈ అంశంపై త్వరలో ముఖ్యమంత్రి గారికి కలవనున్నట్లు ఆయన తెలిపారు. గిరిజనులకు పట్టాలి ఇవ్వకపోవడం వల్ల రైతుబంధు రైతు బీమా. వివిధ రైతు సంక్షేమ పథకాలకు గిరిజనులు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలను ఒక వేదికపైకి తీసుకువచ్చి రైతుల న్యాయమైన పోరాటం. భూమి పట్టాలు సాధించేవరకు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రస్తుతం ఏవో ఆర్డీవోల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగిందని. వారు స్పందించని యెడల రాష్ట్ర ముఖ్యమంత్రి రెవెన్యూశాఖామంత్రికి ఈ సమస్యను విన్నవించే విధంగా ప్రయత్నిస్తామని. రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమం పెద్ద ఎత్తున చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ పాషా. గిరిజన సంఘం జిల్లా నాయకులు సక్రునాయక్ డివైఎఫ్ఐజిల్లా కార్యదర్శి.మహేష్, కేబీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కురుమయ్య. సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు బొబ్బిలి నిక్సన్.. తదితరులు పాల్గొన్నారు.

రజకులకు సమాన అవకాశాలు కల్పించాలి

- జిల్లా రజక వృత్తి దారుల సంఘం ఉపాధ్యక్షుడు ఇంద్రగంటి బాలస్వామి
- వాడుకలోకి తెచ్చి తమ వృత్తికి శాపాలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రజకులకు సమాజంలో సమాన అవకాశాలు కల్పించాలని జిల్లా రజక వృత్తి దారుల సంఘం ఉపాధ్యక్షుడు ఇంద్రగంటి బాలస్వామి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాదులోని సుందరయ్య భవనంలో రజక వృత్తి ఆధునీకరణ ఉపాధి కల్పనపై జరిగిన సదస్సులో మండల కేంద్రానికి చెందిన జిల్లా రజక వృత్తిదారుల ఉపాధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి, మండల అధ్య క్షులు సుంకరి గోపాల్ తదితర గామాల రజక వృత్తిదారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తరతరాలుగా రజక వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న రజకులకు ఏ ప్రభుత్వం వచ్చినా ఆదుకున్న పాపాన పోలేదని, దీనికి తోడు ఆధునిక యుగంలో కార్పొరేట్ కంపెనీలు కొత్త కొత్త యంత్రాల ను వాడుకలోకి తెచ్చి తమ వృత్తికి శాపాలుగా మారాయన్నారు. రజకులు అంతా ఏకతాటిపై ఉండి సమాజంలో విద్యా వైద్య రాజకీయ పలు రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

- మాజీ సర్పంచ్ గోపాల్, అంజి నాయక్..

నవతెలంగాణ-వెల్దండ

ప్రతి క్రీడాకారుడు తాము ఆడే ఆటలలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని చెర్కూర్ మాజీ సర్పంచ్ గోపాల్, నారాయణపూర్ మజీ సర్పంచ్ అంజి నాయక్ అన్నారు. ఎన్‌పీఎల్-2 గ్రామస్థాయి క్రీడా పోటీలను శుక్రవారం మాజీ సర్పంచులు సంయుక్తంగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తారాసింగ్, లక్ష్మిపతి, శ్రీను, నర్సిహ్మా గోపి, రఘు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు

- డప్పు కళాకారుల రాష్ట్ర కోఆర్డినేటర్ డప్పు స్వామి

నవతెలంగాణ-తిమ్మాజిపేట

ఎస్సీ వర్గీకరణ కోసం హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్ష డబ్బులు కార్యక్రమం చేపడుతున్నట్లు డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ డప్పు స్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డప్పు కళా ప్రదర్శన జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి చేరుకొని భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ డప్పు స్వామి మాట్లాడుతూ మందకృష్ణ నాయకత్వంలో 33 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం జరుగుతుందన్నారు. మాదిగలది న్యాయమైన పోరాటమని సుప్రీంకోర్టు వర్గీకరణ చేయాలని తీర్పు ఇచ్చింది అన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే వెయ్యి



గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి ప్రతి ఇంటి నుంచి మాదిగలు కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు గంటల పాటు కళాకారులు చేసిన డబ్బు ప్రదర్శన పలువురుని ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో దళిత సంఘం జిల్లా నాయకులు టైగర్ జంగయ్య, గూటం విజయ్ ,దానం జగన్ రాజు, సురేందర్ దానం, బాలరాజ్ ,కొత్త వెంకటేష్ ,కాళ్ళ రాజు , శివ ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ డైరెక్టర్స్, మండల యూత్‌అధ్యక్షులకు సన్మానం



నవతెలంగాణ- బిజినేయపల్లి

మండల కేంద్రంలో మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన నాగర్‌కర్నూల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్స్. ఎండీ, వల్యానాయక్, యూత్ మండల అధ్యక్షులు ఎద్దుల శ్రీకాంత్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్ది రాములు ,జిల్లా ఉపాధ్యక్షులు బంగారు పర్వతాలు, ఎండి ముక్తార్ ,మైనార్టీ ప్రెసిడెంట్ అజిత్ ఉపాధ్యక్షులు ఆజాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తి ఈశ్వర్, వలి కరీం పాషా, వాహీద్ అజ్జు తదితరులు పాల్గొన్నారు.